జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 121 | హైదరాబాద్, ఫిబ్రవరి 18 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


# కోటీ వృక్షార్చనకు ప్రణామం:కేసీఆర్




హైదరాబాద్,ఫిబ్రవరి 17, ప్రజాపాలన :తన పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ప్రముఖులకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. మీ ప్రేమ, అభిమానాలు కలకాలం కొనసాగాలని కోరుకుంటు న్నానని కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ తమిళిసై, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్, మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కర్ణాటక ముఖ్యమంత్రి బీఎస్ యెడియూ రప్ప, త్రిపుర ముఖ్యమంత్రి విప్లవ్‌దేవ్ కుమార్ తదితరులు ట్విట్టర్ ద్వారా సీఎం కేసీఆర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు. సినీ ప్రముఖులు చిరంజీవి, మహేశ్ బాబుతో పాటు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఏపీ మాజీ సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్ తెలిపారు. కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, సామాజికవేత్తలు, హరిత ప్రేమికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుద్రాక్ష మొక్క నాటిన కేసిఆర్

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా చేపట్టిన "కోటి వృక్షార్చన" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రార్ధన మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా "కోటి వృక్షార్చన"లో పాల్గొని రుద్రాక్ష మొక్కను నాటారు. తన పుట్టిన రోజు సందర్భంగా చేపట్టిన "కోటి వృక్షార్చన" పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమా ర్‌ను కేసీఆర్ అభినందించారు.



# దీర్ఘ కాలం వర్ధిల్లే సంస్థల్ని ఏర్పాటు చేయండి:మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17, ప్రజాపాలన : స్టార్టప్ కంపెనీల వ్యవస్థాపకులు నిలకడగా నిలదొక్కుకోవడం గురించి ఆలోచించాలని, తద్వారా ప్రపంచానికి నాయకత్వం వహించే విధంగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. విలువను మదింపు చేసుకుని, కంపెనీని వేరొకరికి అమ్ముకునే వ్యూహాలకు పరిమితం కారాదన్నారు. దీర్ఘకాలం వర్ధిల్లే సంస్థలను ఏర్పాటు చేయడంపైనా, ప్రపంచ స్థాయి ఉత్పత్తులను తయారు చేయడంపైనా దృష్టి సారించాలన్నారు. నాస్కామ్ టెక్నాలజీ అండ్ లీడర్‌షిప్ ఫోరం (ఎన్‌టీఎల్‌ఎఫ్) 2021 సదస్సులో బుధవారం మోదీ మాట్లాడుతూ, స్టార్టప్ కంపెనీల వ్యవస్థాపకులు వాల్యుయేషన్, ఎగ్జిట్ స్ట్రాటజీలకు పరిమితం కారాదని చెప్పారు. ఈ శతాబ్దమంతా కొనసాగగలిగే సంస్థలను ఏవిధంగా ఏర్పాటు చేయగలమో ఆలోచించాలన్నారు. ప్రపంచ స్థాయి ఉత్పత్తులను తయారు చేయడం గురించి ఆలోచించాలని తెలిపారు. ఈ లక్ష్యాల సాధనలో రాజీ పడకూడదని చెప్పారు. ఈ లక్షణాలు లేకపోతే మనం అనుచరులుగానే మిగిలిపోతామని, గ్లోబల్ లీడర్‌గా ఎదగలేమని తెలిపారు. అత్యంత శక్తిమంతమైన స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. మన సమాజం పూర్తిగా నగదుపై ఆధారపడటం నుంచి తక్కువ నగదుతో సరిపెట్టుకునే స్థాయికి మూడు నుంచి నాలుగేళ్ళలోనే మారిందన్నారు. డిజిటల్ లావాదేవీల వల్ల నల్లధనం తగ్గుతోందన్నారు. జన్‌ధన్, ఆధార్, మొబైల్ వల్ల పేదలకు లబ్ధి చేకూరుతోందని చెప్పారు. మ్యాపింగ్, జియోస్పేషియల్ డేటాను నియంత్రణల నుంచి విముక్తి చేసినట్లు తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌కు ఈ సంస్కరణలు దోహదపడతాయన్నారు. మ్యాపింగ్ సెక్టర్‌ను ఓపెన్ చేసినప్పటికీ, భద్రత పట్ల నమ్మకం ఉందని తెలిపారు. అవకాశాల నుంచి ప్రయోజనం పొందడానికి స్టార్టప్‌లకు పూర్తి స్వేచ్ఛ అవసరమని తెలిపారు. నాస్కామ్ స్ట్రాటజిక్ రివ్యూ తాజా నివేదిక ప్రకారం, ప్రపంచంలో మూడో అతి పెద్ద టెక్ స్టార్టప్ కేంద్రం భారత దేశమే. మన దేశంలో 12,500 టెక్ స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. 2020లో 1,600 టెక్ స్టార్టప్‌లు ఏర్పాటయ్యాయి.



## కేవలం నందిగ్రామ్ నుంచే బరిలోకి దిగనున్న సీఎం మమత

కోల్‌కతా : సీఎం మమతా బెనర్జీ పోటీ చేసే నియోజకవర్గంపై టీఎంసీ అనధికారికంగా క్లారిటీ ఇచ్చింది. వచ్చే ఎన్నికల్లో సీఎం మమత నందిగ్రామ్ నుంచే బరిలోకి దిగుతారని టీఎంసీ వర్గాలు పేర్కొన్నాయి. సీఎం మమత అంతర్గత సమావేశాల్లో కూడా "నేను కేవలం నందిగ్రామ్ నుంచే బరిలోకి దిగుతున్నాను" అని పేర్కొంటున్నారని ఆమె వర్గీయులు తెలిపారు. అయితే బబానీపూర్ నుంచి ఎవర్ని బరిలోకి దించుతారన్న విషయంపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదని, ప్రస్తుత సమయంలో ఈ విషయంపై అధికారికంగా మాట్లాడలేమని తృణమూల్ వర్గాలు పేర్కొంటున్నాయి. "నేను నందిగ్రామ్ నుంచే బరిలోకి దిగితే ఎలా వుంటుంది? ఇది నా కోరిక. అయితే నేను మాత్రం ఎక్కువ సమయం ఇవ్వకపోవచ్చు. ఎందుకంటే 294 నియోజకవర్గాలూ నావే. మీరందరూ నా తరపున పని చేయండి. ఆ తర్వాత మాత్రం నేను చూసుకుంటా." అని మమత అన్నట్లు సమాచారం. జనవరి మాసంలో జరిగిన ఓ సభలో సీఎం మమత మాట్లాడుతూ... తాను వచ్చే ఎన్నికల్లో నందిగ్రామ్ నుంచే బరిలోకి దిగుతానని ప్రకటించారు. నందిగ్రామ్‌తో ప్పాటు బబనీపూర్ నుంచి కూడా బరిలోకి దిగుతానని ఆమె ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మాత్రం నందిగ్రామ్ నుంచే బరిలోకి దిగాలని సీఎం మమత నిశ్చయించుకున్నారు.

## హైకోర్టు న్యాయవాది దంపతుల దారుణహత్య





హైదరాబాద్,ఫిబ్రవరి 17, ప్రజాపాలన : తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఘోరం చోటుచేసుకుంది. హైకోర్ట్ న్యాయవాది దంపతులు దారుణహత్యకు గురయ్యారు. వారిపై దుండగులు విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చారు. న్యాయవాది వామన్‌రావు, ఆయన భార్య నాగమణి హైదరాబాద్ నుంచి స్వస్థలం మంథని వెళ్తుండగా రామగిరి మండలం కల్వచర్ల పెట్రోలు బంకు ఎదుట గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి వారిపై దాడికి పాల్పడ్డారు.కారులో ఉన్న వామన్‌రావు, నాగమణిపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. 108 వాహనంలో పెద్దపల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో వారిద్దరూ మృతిచెందారు. న్యాయవాది దంపతుల హత్య నేపథ్యంలో దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## ఉద్యమంలో గిరిజనులు క్రియాశీలక పాత్ర పోషించారు: హరీశ్




హైదరాబాద్: హుస్నాబాద్‌లో 2 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో త్వరలో బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి హరీష్ రావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడానికి ప్రతి సంవత్సరం 2 కోట్ల రూపాయలను కేటాయిస్తోం దన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉన్నారు, ప్రభుత్వం తరపున రానున్న రోజుల్లో ఈ ప్రాంత గిరిజనులకు పాడి పశువులను అందించే కార్యక్రమాన్ని తీసుకువస్తామన్నారు. మిగతా 2లో..

# 'మున్సి'పోల్స్'లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్..

## 53 ఏళ్ల తర్వాత బటిండా కైవసం

ఛండీగఢ్,ఫిబ్రవరి 17, ప్రజాపాలన :రైతుల ఆందోళనల నేపథ్యంలో పంజాబ్‌లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది. క్లీన్ స్వీప్ సాధించింది. బీజేపీకి 'సాగుచట్టాల' షాక్ తగిలినట్టు ఫలితాలు సూచిస్తున్నాయి. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. హొషియార్‌పూర్, కపూర్తలా, అబోహర్, పఠాన్‌కోట్, బాటలా, బటిండా, మోగా మున్సిపాలిటీలను కాంగ్రెస్ సొంతం చేసుకోగా, 53 ఏళ్ల తర్వాత బటిండా మున్సిపాలిటీ కాంగ్రెస్ చేతికి రావడంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. రైతుల ఆందోళన నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగడంతో సాగుచట్టాలపై ఇది రిఫరెండమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బటిండా లోక్‌సభ నియాజకవర్గానికి శిరోమణి అకాలీదళ్ (సాద్) హర్‌సిమ్రత్ బాదల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సాగు చట్టాలపై విభేదాల నేపథ్యంలో ఆమె పార్టీ ఇటీవల బీజేపీతో పొత్తును తెగతెంపులు చేసుకుంది. బటిండా అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే మన్ ప్రీత్ సింగ్ బాదల్ (సాద్ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్) ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బడింటా మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం కావడంపై మన్ ప్రీత్ సింగ్ బాదల్ హర్షం వ్యక్తం చేశారు.'ఇవాళ చరిత్ర సృష్టించాం. 53 ఏళ్ల తర్వాత బటిండాకు కాంగ్రెస్ మేయర్ పదవి వరించింది. ఇంత



అద్భుత విజయం అందించిన బటిండా ప్రజలకు కృతజ్ఞతలు. ఈరోజు కోసం ఎంతో శ్రమించిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులకు అభినందనలు' అని మన్ ప్రీత్ సింగ్ ట్వీట్ చేశారు.మున్సిపల్ కార్పొరేషన్లకు చెందిన 2,302 వార్డులు, 109 మున్సిపల్ కౌన్సిల్స్‌కు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ఈనెల 14న జరిగిన జరిగిన ఎన్నికల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.




## ఉద్యమంలో గిరిజనులు క్రియాశీలక పాత్ర పోషించారు: హరీశ్

(మొదటి పేజీ తరువాయి)

గిరిజనులకు రిజర్వేషన్లను పెంచే తమ ఎజెండాలోని అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో గిరిజనులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం త్వరలో ప్రత్యేక నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మేడిపల్లి, ఫిబ్రవరి17 (ప్రజాపాలన) : మాజీ శాసన సభ్యులు, తెరాస పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లిపెద్ది సుధీర్ రెడ్డి తన జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ పట్టణ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మరియు మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం మల్లిపెద్ది సుధీర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో కార్పొరేటర్లు మద్ది యుగేంధర్ రెడ్డి, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, అమర్ సింగ్, కో ఆప్షన్ సభ్యులు బొడిగె రాందాస్ గౌడ్,చిలుముల జగదీశ్వర్ రెడ్డి, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, బొడిగె కృష్ణ గౌడ్, బండారి రవీందర్, మరియు నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలి



బాలాపూర్: ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి పుట్టినరోజు శుభ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం లోనీ బడంగ్ పేట్ కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ బొర్ర మో నీ రోహిణి రమేష్ ముదిరాజ్ మూడు మొక్కలు నాటి, ఈ సందర్భంగా కాలనీవాసులతో ఆమె మాట్లాడుతూ... పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నట్లు, సీఎం ఆలోచన విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హృదయము నందు ఆనందాన్ని నెలకొల్పారునీ అన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ పిలుపుమేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారంగా ప్రతి ఒక్కరూ గ్రీన్ గిఫ్ట్ గా పచ్చదనం ఉండే ఈ విధంగా తయారు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డు రఘుకు రూ. 60వేల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు-ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణ 33వ వార్డు వాసి రఘు కు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన రూ. 60 వేల విలువగల చెక్కును ఎమ్మెల్యే క్వార్టర్ లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల జెడ్పిటిసి సంగెపు మహేష్, నాయకులు బండారి నరేందర్ తదితరులు ఉన్నారు.

## మానాన్న నాలోనే సజీవంగా ఉన్నాడు: రాహుల్

పుదుచ్చేరి: తన తండ్రి రాజీవ్ గాంధీ 1991లో హత్యకు గురైనప్పుడు ఎంతో ఆవేదనకు గురయ్యానని, అయితే ఇందుకు కారకులైన ఎవరిపైనా తనకు కోపం కానీ, ద్వేషం కానీ లేవని, వారిని క్షమించానని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. బుధవారంనాడు పుదుచ్చేరి పర్యటనలో భాగంగా భారతీదాసన్ ప్రభుత్వ మహిళా కాలేజీలో విద్యార్థులతో ముఖాముఖీలో ఆయన పాల్గొన్నారు.'మీ తండ్రిని లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈళం (ఎల్‌టీటీఈ) హత్య చేసింది. ఇందుకు పాల్పడిన వారిపై మీ ఫీలింగ్స్ చెప్పండి' అని ఒక విద్యార్థిని అడిగినప్పుడు రాహుల్ స్పందిస్తూ, హింసతో సాధించేదేమీ ఉండదని అన్నారు. 'నిజమే. నేను తండ్రిని కోల్పోయాను. అది చాలా సంక్లిష్టమైన సమయం. ఇలాంటి సందర్భాల్లో ఎవరైనా ఎలా ఆవేదన చెందుతారో నేనూ అలాగే ఆవేదన చెందాను. ఎంతో బాధ అనిపించింది. అయితే, ఎవరిమీదా ఆగ్రహం పెంచుకోలేదు. ఎవరినీ అసహ్యించుకోలేదు. వారిని క్షమించేశాను' అని రాహుల్ చెప్పడంతో విద్యార్థులు చప్పట్లతో హర్షధ్వానాలు చేశారు. హింసతో సాధించేదేమీ ఉండదని చెబుతూ... 'నా తండ్రి నాలోనే సజీవంగా ఉన్నారు. నా ద్వారా మాట్లాడుతున్నారు' అని రాహుల్ పేర్కొన్నారు.

## నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్ బండి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్

### ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించాలి:బండి రమేష్, మద్దెల శివకుమార్





భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 17, ప్రజాపాలన :వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు చెప్పినట్లు గా ప్రతి ఒక్కరు తమ పరిసరాల్లో మొక్కలు నాటి పచ్చని ప్రకృతి గా తయారు చేసి పుడమితల్లికి పచ్చల హారం గా తొడగాలని అప్పుడే కాలుష్య నివారణ జరిగి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని నిమ్మలగూడెం గ్రామ సర్పంచ్ శ్రీ బండి రమేష్ మరియు నిమ్మలగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. 17 02 2021 నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వారి కోటి వృక్ష అర్చన సంకల్పంలో భాగంగా అధికారుల ఆదేశాల మేరకు సుజాతనగర్ మండలం లోని నిమ్మలగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలోనూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లోనూ గ్రామ సర్పంచ్ శ్రీ బండి రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్ లు మొక్కలు నాటి వాటికి నీరు పోసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటికి ప్రతిరోజు నీరు పోసి పెంచాలని వాటిని పరిరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని అప్పుడే మన చుట్టూ పచ్చని ప్రకృతి ఏర్పడి ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఆరోగ్యాన్ని అందిస్తుందని వారు గ్రామస్తులను కోరినారు. జామ నిమ్మ కొబ్బరి బాదం మరియు పూల మొక్కలను నాటి నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ బండి రమేష్ లి లిపాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల శివ కుమార్ పంచాయతీలి లిసెక్రెటరీ శ్రీ ఇజహెద్ పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ శ్రీమతి నాగేంద్ర, వైస్ ఛైర్మన్ శ్రీమతి రజిత సహా ఉపాధ్యాయులు ఎండి షఫీ ఉద్దీన్‌లి లివిద్యా కమిటీ సభ్యులు బండి రమేష్ గ్రామ పెద్దలు బండి వెంకన్న ఉష రాజేష్ రాహుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



### 'అయ్యా నీకో దండం.. ఇది బైకా ఎడ్ల బండనుకున్నావా?

బషీరాబాద్: సెవెన్ సీటర్స్.. ముఖ్యంగా ఆటోలో చూస్తుంటాం.. అయితే ఇక్కడ బైక్‌పై చూస్తున్నాం.. బైక్‌పై సాధారణంగా ఇద్దరు ప్రయాణిస్తారు. అత్యవసరంగా అయితే ముగ్గురు వెళ్తుంటారు. అది కూడా నేరమే. అయితే ఇక్కడ ఓ బైకుపై ఏడుగురు కూర్చొని వెళ్తున్నారు. ముగ్గురు పెద్దవారు, నలుగురు పిల్లలు. వీరికితోడు ఎక్స్‌ట్రా లగేజీ కూడా. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో ఓ వ్యక్తి ఇలా జంబో ఫ్యామిలీతో బైకుపై వెళ్తుండగా పోలీసు తనిఖీల్లో...

## తెలంగాణ సీఎం పుట్టినరోజు సందర్భంగా కోటి వృక్షార్చన కార్యక్రమం





బాలాపూర్ :ప్రజాపాలన: జన హృదయ నేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన ఉత్సవాలలో పురస్కరించుకొని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంద చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన పార్కులో కేసీఆర్ కు గ్రీన్ గిఫ్ట్ లో భాగంగా మొక్కలు నాటిన మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారి తనయుడు యువ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం గారి జన్మ దినోత్సవ శుభ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారి చొరవతో నిరుద్యోగ యువకులకు శుభవార్త, రాబోవు ప్రభుత్వ ఉద్యోగాల కోసం మహేశ్వరం నియోజకవర్గంలోని నిరుద్యోగ, నిరుపేదలకు ఉద్యోగాలు, లభించేలా వారికి రెండు నెలల పాటు ఉచితంగా శిక్షణ శిబిరాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద నిరుద్యోగలు, ఉద్యోగాలు అతి సునాయాసంగా గొప్ప అవకాశాన్ని పొందాలని కోరారు. ఇట్టి ఉచిత శిక్షణ శిబిరానికి సంబంధించిన సమాచారాన్ని త్వరలోనే సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తామని తెలిపారు. మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముద్ద పవన్ ఆధ్వర్యంలో పాల్గొన్న మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సీఐ మహేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, దీప్ లాల్ చౌహాన్, మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు ఆపన్న హస్తం

### కేసీఆర్ సేవాదల్ జిల్లా అధ్యక్షుడు బోరెడ్డి రవీందర్ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి 17 ( ప్రజాపాలన ) : కోటి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటామని వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బోరెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కొండపల్లి సమీపంలో ఉన్న మహిమ మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమ వృద్ధులకు పండ్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారధి బంగారు తెలంగాణ నిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. మహిమ మినిస్ట్రీస్ ఆశ్రమంలో వృద్ధులకు వంట సరుకులు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ చాలెంజ్ లో మొక్కలు నాటి నీరు పోశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి శుభప్రద్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, మోహన్ గౌడ్, సురేష్ గౌడ్, మల్లికార్జున్, కేదార్ నాథ్, రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్ రెడ్డి, వెంకటేష్, రాజేష్, ప్రశాంత్ కుమార్, రమేష్ కెసిఆర్ సేవాదల్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు పార్టీ మారలేదు



అధికార పార్టీ వాళ్ళు వల్ల స్వలాభం కోసం వాళ్ల పార్టీ వాళ్ళకే కండువాలు కప్పి ప్రజలను తప్పు దోవ పటిస్తున్నారులిఈరోజు మధిర మున్సిపాలిటీ పరిధిలోనిఇల్లందులో పాడు గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీనుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరినారు అని వార్త రావడం జరిగింది. సూర్యదేవర శ్రీనివాస రావు అనే వ్యక్తి ఏ రోజు కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని కానీ కాంగ్రెన్ పార్టీలో తిరిగిన సందర్భాలు కానీఇతను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న సందర్భంగా ని ఏ రోజు లేదు. ఇతను మూడు సంవత్సరాల ముందు సిపిఎం పార్టీ నుంచి టిఆర్ఎన్ పార్టీలో చేరడం జరిగింది. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు చెయ్యటం మానండి.మీ పార్టీ వాళ్లకి మీరే కండవ కప్పుకొని వేరే పార్టీ నుంచి వచ్చారని ప్రచారం చేసుకోవద్దు.
దీన్ని మధిర మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది...
ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ఇల్లందులో పాడు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సామినేని రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మకంటి హరిబాబు, కర్నాటి రామారావు, మండల గాంధీ పథం కన్వీనర్ గోపీనాథ్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండ య్య, మరియు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు పులి బండ్ల చిట్టి బాబు, ఆవుల కిరణ్, ఆదిమూలం శీను, కోట డేవిడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వలిగొండ ప్రజా పాలన మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నర్సింహా స్వామి దేవస్థాన ఛైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాశాఖ అధ్యక్షుడు భిక్షపతి,ఉప సర్పంచ్ నర్సింహా,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ బిక్షపతి,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



మేడిపల్లి, ఫిబ్రవరి17 (ప్రజాపాలన) : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ డివిజన్ టీఆర్ఎన్ అద్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల శాలిని భాస్కర్ ముదిరాజ్ గార్లు, టిఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, విరేష్ చింతల నర్సింహా రెడ్డి,, సోమసని ప్రవీణ్,వేముల వెంకట్ రెడ్డి, అన్నే వెంకటేష్, సుర్వి సత్యపల్ రెడ్డి,యాదగిరి రెడ్డి,నోముల మైసయ్య, అన్నేబాలకృష్ణ,కమటల మల్లేష్,పంగ మహేందర్, గుర్రాల వెంకటేశ్వర్ రెడ్డి,చిలుగూరి శ్రీకాంత్, రాణి రెడ్డి, జీనత్ బేగం,అనిత రెడ్డి, శ్యామల, కడిగేశేఖర్ ,మస్తాన్ సాయిరాజ్ రెడ్డి, భరత్,సందీప్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన కెసిఆర్ 67వ పుట్టినరోజు వేడుకలు

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పాలన : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అరవై ఏడోవ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రోజున చర్ల మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కినబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో చర్ల లో ఉన్నటువంటి వారి యొక్క కాంప్లెక్స్ లో కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ సొసైటీ చైర్మన్ అన్ని రాంబాబు గారు మాట్లాడుతూ ఉన్నాయని దేశంలోనే ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయలేనంత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు తెలిపారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నక్కిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 67వ పుట్టినరోజు వేడుకలలో భాగస్వామి నవ్వటం నాకు ఎంతో సంతోషంగా ఉందని అలాగే ఆయన చేపట్టిన ఎన్నో పథకాలు ముఖ్యంగా రాష్ట్ర రైతాంగానికి చేసినటువంటి సేవలు మరువలేనివని రాష్ట్రమంతా చుక్క నీరు కూడా వృధా అవకుండా అన్నీ అనుకూల ప్రదేశాలలో చెక్డ్యాంలు కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేయించి ఎన్నో లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసి రాష్ట్రమంతటా పచ్చదనాన్ని నింపారు. అలాగే 24 గంటల త్రీ ఫేస్ మోటార్ లైన్ సదుపాయం కల్పించి రైతులకు ఎంతో మేలు చేశారని అలాగే 60 సంవత్సరాలు నిండిన టువంటి ప్రతి ఒక్క , వికలాంగుల అయితే మూడు వేల రూపాయలు వారి యొక్క ఖాతాలో రెండు వేల రూపాయలు జమ చేస్తున్నారని అలాగే రైతులకు రైతుబంధు వారి యొక్క ఖాతాలో జన అవుతున్నాయని తెలియ పరచడం జరిగింది. ఇంతకుముందు ఆడపిల్ల పుడితే ఆడపిల్లలకు పెళ్లి చేయాలి అంటే భయమేసేది అని కానీ ఈ యొక్క కెసిఆర్ పాలనలో ఆడపిల్లకు పెళ్లి కానుక గా కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆ యొక్క పెళ్లి కూతురుకు ఒక కుటుంబ పెద్దలా ముందుండి సాయం చేస్తున్నారని. భారతదేశంలో లేనటువంటి సంక్షేమ పథకాలు ఈ యొక్క తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని సభాముఖంగా తెలియజేశారు. అభివృద్ధి పనులు చేపట్టిన అటువంటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రతిపక్షాల విమర్శలకు బిజెపి,కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తూనే ఉన్నాం . వారం కిందట చర్ల మండలం లో కాంగ్రెస్ నేతలు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి దిష్టిబొమ్మను తగల పెట్టటం చాలా బాధాకరం అని ఆమె చేసిన నేరం ఏంటి సత్యనారాయణపురం సొసైటీ తరఫున మన గిరిజన ప్రాంతాల్లో ఒక ఆయిల్ బంకు ని మంజూరు చేయించి ప్రారంభించడం అయన చేసిన తప్పు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను



జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నేతలకు పిచ్చెక్కిపోయి వాళ్లు ఏం చేస్తున్నారో వారికే అర్థం కావట్లేదు ఇకనైనా వారి యొక్క పద్ధతి మార్చుకోవాలని తెలంగాణ పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలు దీనిని గమనిస్తున్నారని హర్షం వ్యక్తం చేసారు . తదనంతరం కొయ్యూరు ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పోట్రు బ్రహ్మానంద రెడ్డి, సొసైటీ నెంబర్ పెనుమచ్చ సీతాపతి రాజు, చర్ల సొసైటీ నెంబర్ యాదాల రాంబాబు, సత్యనారాయణ పురం సొసైటీ నెంబర్ జగన్,కేశవాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కోరం నాగేంద్ర, గొమ్ముగూడెం సర్పంచ్ పొడియం మురళి, కేశవాపురం పంచాయతీ ఉప సర్పంచ్ గోసుల మురళి, పెద్ది పెల్లి గ్రామపంచాయతీ వైస్ సర్పంచ్ బల్లిపాటు రాజుగారు రైతు కోఆర్డినేటర్ మెంతుల నాగరాజు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తోట మల్ల రవి గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట రుచి చూపిస్తాం:కిష్టాఫర్

వలిగొండ ప్రజాపాలన ఉద్యమాలతో ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకులైన సీమాంధ్రులు పార్టీ పెడితే మానుకోట సంఘటన పునరావృతం అవుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టాఫర్ హెచ్చరించారు.సీమాంధ్రుల పాలనలో 60 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం పూర్తిగా వెనుకబడి పోయిందని ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకొని ప్రశాంతంగా జీవిస్తున్న సమయంలో సీమాంధ్రులు తెలంగాణలో పార్టీ పెట్టి రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని దీనిని తెలంగాణ ఉద్యమకారుల తరపున అడ్డుకుని బుద్ధి చెబుతామని అన్నారు.బుధవారం మండల కేంద్రంలో వైయస్ షర్మిల ఏర్పాటు చేసిన రాజన్న రాజ్యం పార్టీని ఉపసంహరించుకోవాలని నిరసన వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

## తెలంగాణ సాహిత్య రత్న పురస్కారం



వలిగొండ ప్రజాపాలన :ప్రతియేటా సాహితీ సేవా రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు గుర్తింపుగా ఎకె తెలుగు మీడియా సంస్థ ముంబై వారు అందించే జాతీయ స్థాయి ఉత్తమ సేవా పురస్కారం'తెలంగాణా సాహిత్య రత్న 2021 అవార్డును' రోగ్య పర్యవేక్షకుడు కవి,రచయిత నాశబోయిన నరసింహ(నాన) అందుకున్నారు.కోవిడ్ మార్గ దర్శకాల దృష్ట్యా నిర్వహించిన పర్చువల్ సదస్సులో,జూమ్ మీటింగ్ ద్వారా ఆన్లైన్ లో ఎకె తెలుగు మీడియా సంస్థ, ముంబై వ్యవస్థాపకులు శ్రీ అశోక్ కంటే గారు తనకు "తెలంగాణా సాహితీ రత్న" పురస్కారం ప్రధానం చేసినట్టు నాశబోయిన నరసింహ తెలియ జేశారు.నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన నరసింహ ప్రస్తుతం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరోగ్య పర్యవేక్షకుడిగా విధులు నిర్వహిస్తున్నారు.ఆయన గత రెండు దశాబ్దాల కాలం నుంచి వైద్య ఆరోగ్య రంగంలో వివిధ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలతో క్షేత్ర స్థాయిలో గ్రామీణ ప్రజలను చైతన్య పరచడం ద్వారా వృత్తిలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ మరో వైపు ప్రవృత్తి పరంగా సామాజిక స్పృహ,చైతన్యాన్ని కలిగించే అనేక కవితలు,కథలు,గేయాలు రాస్తూ విశిష్ఠ సాహితీ సేవలకు గుర్తింపుగా ఆయనకు తెలంగాణా సాహితీ రత్న అవార్డు అందించినట్లు తెలియజేశారు.మున్ముందు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అభినందనలు తెలుపుతూ అశోక్ కంటే,ముంబై గారు పేర్కొన్నారని నరసింహ తెలిపారు. ఈపురస్కారం అందుకోవడం పట్ల తన మిత్రులు,తోటి ఉద్యోగులు, అభినందనలు తెలిపారు.

## బాదం మొక్కనాటిన గ్రంథాలయ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి 17 ( ప్రజాపాలన ) : సిఎం కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం సమీపంలో బాదం మొక్క నాటనని చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి అన్నారు. బుధవారం సిఎం కేసిఆర్ జన్మదినం సందర్భంగా ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ చాలెంజ్ లో భాగంగా కోటివృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృక్ష సంపద ఉంటే ఆరోగ్యానికి ఢోకా ఉండదని తెలిపారు. పచ్చని వృక్ష సంపదతో వెలుగొందేటట్లు గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. వృక్షాలతో స్వచ్ఛమైన ఆక్సీజన్ లభిస్తుందని చెప్పారు. సిఎం కేసిఆర్ కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. మునుముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్తహర్ షరీఫ్, అశోక్ ముదిరాజ్, గ్రరంథాలయం సిబ్బబంది తదితరులు పాల్గొన్నారు.

## పట్ట భద్రుల ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి 17 ( ప్రజాపాలన ) : పట్ట భద్రుల శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పౌసుమి బసు కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మోమిన్పేటలో వెయ్యి మంది ఓటర్లు దాటినందున ఒక ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాన్ని ప్రతిపాదించినట్లు తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 23 వరకు నామినేషన్ ల స్వీకరణ, 24 న నామినేషన్ల పరిశీలన, 26 న నామినేషన్ల ఉపసంహారణ ఉంటుందన్నారు. మార్చ్, 14 న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 11 తర్వాత కోవిడ్ బారిన పడిన వారికి, వికలాంగులకు, 80 సంవత్సరాలు దాటిన వయో వృద్దులకు పోస్టల్ బాలెట్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 11 నుండి ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలులోకి వచ్చినందున ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించకుండా జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరు సహకరించాలని కోరారు. సభలు సమావేశాలు నిర్వహించుకొనేందుకు గాను 48 గంటల ముందు జిల్లా ఎన్నికల అధికారికి అనుమతి కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇట్టి సమావేశాలలో కోవిడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. రవాణా శాఖ ద్వారా అనుమతి పొందిన వాహనాలను మాత్రమే ప్రచారాలకు వినియోగించాలని తెలియజేశారు. ఓటర్లకు డబ్బులు, మద్యం లాంటి వాటితో ప్రలోభాలు పెట్టకూడదన్నారు. ఓటు వేయాలని బలవంతం చేయకూడదని కులం మతం పేరుతో ఓట్లు అడగరాదని, మసీదులు, చర్చులు, మందిరాలలో సమావేశాలు నిర్వహించారాదని తెలిపారు. సమావేశాలలో పార్టీ పరంగా తప్ప వ్యక్తిగత పరంగా, మత పరంగా దూషించారాదని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట పరంగా నాన్ బెయిల్ క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్. పి. నారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వరప్రసాద్ లతో పాటు తెరాస, బీజేపీ, కాంగ్రెస్, వైస్సార్సీపీ, టీడీపీ, ఎం. ఐ. ఎం. సిపిఎం. పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు కోటి వృక్షార్చన కార్యక్రమం

జగిత్యాల జిల్లా జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్ ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల తిప్పనపెట్ గ్రామంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తిప్పన్నపేట్ గ్రామ సర్పంచ్ రౌతు జయ, ఉపసర్పంచ్ బొడ్డు బుచన్న, జగిత్యాల అర్బన్ వైస్ ఎంపిపి ములసపు లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర రావు, రూరల్ ఎంపిపి గంగారాం గౌడ్, ఎక్స్ వైస్ ఎంపిపి గంగం మహేష్ మరియు వివిధ హోదాలో ఉన్న తెరాస పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టినరోజున మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు అధికారులు



సారంగాపూర్, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోనీ అధికారులు నాయకులు మొక్కలు నాటి కెక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోలా జమున శ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి తహశీల్దార్ శ్రీలత ఎంపీడీవో పుల్లయ్య సర్పంచులు ఎంపీటీసీలు వివిధ గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు




మేడిపల్లి, ఫిబ్రవరి17 (ప్రజాపాలన) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా "గ్రీన్ ఇండియా ఛాలెంజ్" లో బాగంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని పర్వతాపూర్ సాయిప్రియా నగర్ కాలనీలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి మరియు 3వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్మిక %ఉ% ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి మరియు మాజీ శాసన సభ్యులు, తెరాస పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మలిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటి కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసినారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్ర పుటల్లో కేసీఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుందని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష స్వరాష్ట్రం సాధించిన తీరు, పాలనలో తీసుకువచ్చిన పథకాల గురించి వివరించి తెలంగాణ సాధకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీ వాసులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన మంత్రి





బాలాపూర్ : ప్రజాపాలన: తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోని బాలాపూర్ గ్రామంలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ సీఎం గారి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి. విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి తో కలిసి కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, పాఠశాల విద్యార్థులతో కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. పాఠశాల యందు నిజీ శోతోకన్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... పచ్చదనం ప్రగతికి మెట్లు అదేవిధంగా కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని వాటికి నీళ్లు పోసి సంరక్షించే బాధ్యత కూడా పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేటర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహా రెడ్డి,స్థానిక కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేట్ లో రక్తదానం శిబిరం

బాలాపూర్ : ప్రజాపాలన : తెలంగాణ ఉద్యమ రథసారథి అయినటువంటి మన రాష్ట్ర సీఎం చంద్రశేఖర రావు గారి జన్మదిన ఉత్సాహాలలో పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మీర్ పేట్ కార్పొరేషన్ క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన గవర్నమెంట్ రక్తదానం శిబిరాన్ని డాక్టర్ జయలక్ష్మి సమక్షంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..... మహేశ్వరం నియోజకవర్గంలో కాంపిటీషన్ ఎగ్జామ్ లో పాల్గొంటున్న విద్యార్థులకు అందరికీ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి త్వరలో సోషల్ మీడియా ద్వారా వివరిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి వాటిని పెంచాలని చెప్పారు. కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ కార్పొరేషన్ లో ఉన్న కార్పొరేటర్లు ఒకే తాటిపై కలిసికట్టుగా ఉంటూ సీఎం జన్మదిన ఉత్సాహాన్ని పురస్కరించుకొని దాదాపు 50 మంది వరకు రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, కార్పొరేషన్ దుర్గ దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు సిద్దాల లావణ్య బీరప్ప, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామేశ్వర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, మహిళా మణులు, అభిమానులు కార్యకర్తలు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 18, ఫిబ్రవరి 2021

# ఏవీ ఆ భిన్న స్వరాలు?

అహింస, సహాయ నిరాకరణోద్యమాల ద్వారానే పూర్ణ స్వరాజ్యం సాధించాలని మహాత్మాగాంధీ తీర్మానం ప్రవేశపెట్టిన చరిత్రాత్మకమైన కాంగ్రెస్ సదస్సు 1920లో నాగపూర్‌లో జరిగింది. ఈ సదస్సులోనే కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మరో తీర్మానం ప్రవేశపెట్టారు. భారత్‌ను గణతంత్రరాజ్యంగా ఏర్పాటు చేయడమే కాదు, మొత్తం ప్రపంచాన్ని పెట్టుబడిదారీ శక్తులనుంచి విముక్తి చేయడం కాంగ్రెస్ లక్ష్యం కావాలని ఆయన ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కాంగ్రెస్ నేతలు తిరస్కరించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను స్థాపించారు. ఇదే విషయాన్ని ప్రస్తుత రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భాగవత్ 2017లో ప్రవాస భారతీయుల సంస్థ అయిన హిందూ స్వయం సేవక్ సంఘ్ సమావేశంలో తెలిపారు. స్వతంత్ర భారతదేశం తనను మాత్రమే కాదు, మొత్తం ప్రపంచాన్ని పెట్టుబడిదారీ విధానం కోరలనుంచి తప్పించాలని హెగ్డేవార్ ఆశించినట్లు మోహన్ భాగవత్ ప్రకటించారు. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నదా లేక విదేశీ, దేశీయ గుత్త పెట్టుబడిదారులకు దేశ ఆర్థికవ్యవస్థను పూర్తిగా అప్పజెప్పే లక్ష్య పరిపూర్తికి తోడ్పడేదిగా ఉన్నదా అనే అనుమానాలు కలగక మానదు. అనేక ప్రభుత్వరంగ సంస్థలనే కాకుండా రహదారులు, విద్యుత్ రంగ ఆస్తులు, చమురు, సహజవాయువు పైప్ లైన్లు, రైల్వే ఆస్తులు, ప్రభుత్వ గోదాంలు, క్రీడా స్టేడియంలు, మౌలిక సదుపాయాలకు చెందిన ఆస్తులను కూడా అమ్మి వేయడం, బ్యాంకులను ప్రైవేటీకరించడం, బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని 74 శాతానికి పెంచడం వంటి అనేక నిర్ణయాలు ఎవరికి మేలు చేస్తాయి అన్న విషయంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించేవారు తర్జన భర్జనలు చేస్తున్నారు. తాము ఆశ్రిత పెట్టుబడిదారులను సృష్టించడం లేదని, తాము ప్రవేశపెట్టిన అనేక పథకాలు కోట్లాది సామాన్యులకు మేలు చేస్తున్నాయని నిర్మలా సీతారామన్ బలంగా వాదించారు. కానీ పెట్టుబడిదారీ దేశాల్లో కూడా ప్రజలకు మేలు చేసే అనేక సంక్షేమ పథకాలు ఉంటాయని, ఈ పథకాలకూ, ప్రభుత్వ ప్రధాన ఉద్దేశాలకు ముడిపెట్టలేమన్న విషయం ఆమెకు తెలియనిది కాదు. 1998లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్, ఆర్థిక సిద్ధాంతవేత్త దత్తోపంత్ థేంగడీ బీమా నియంత్రణ బిల్లుకు వ్యతిరేకంగా గురుమూర్తితో కలిసి పార్లమెంట్ ముందు ధర్నా చేశారు. 2001 ఏప్రిల్‌లో ఢిల్లీలోని రామలీలా మైదానంలో భారతీయ మజ్దూర్ సంఘ్ నిర్వహించిన బ్రహ్మాండమైన ర్యాలీలోనే వాజపేయి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరించిన స్వేచ్ఛా విపణి వైఖరిని, వివిధ రంగాలను విదేశీ పెట్టుబడులకోసం తెరిచి ఉంచడాన్ని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడాన్ని తీవ్ర భాషలో నిందించారు ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హాను దేశ వ్యతిరేకిగా అభివర్ణించారు. ఏడాది తర్వాత యశ్వంత్ సిన్హాను ఆర్థికమంత్రి పదవి నుంచి తొలగించారు. థేంగడీ ప్రైవేటీకరణకు వ్యతిరేకం కాదు. కాని ఆశ్రిత పెట్టుబడిదారులను సృష్టించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 'థర్డ్ వే' (మూడో మార్గం) అన్న పుస్తకంలో ఆయన పెట్టుబడిదారీ విధానం, ప్రభుత్వమే వ్యాపారాలు నిర్వహించడానికి మధ్య మరో మార్గాన్ని అవలంబించాలని కోరారు. ఉదారీకరణ ప్రమాదాల గురించి ప్రజలను చైతన్యవంతంచేసేందుకు స్వదేశీ ప్రచార యాత్రను కూడా ఆయన చేపట్టారు, పిట్స్ బర్గ్‌లోని కార్నెగీ మెలన్ యూనిర్సిటీతో కలిసి హై స్పీడ్ నెట్ డాటా నెట్‌వర్క్ ఏర్పర్చుకునేందుకు అనుమతించిన సాంఖ్య వాహిని ప్రాజెక్టుకు నిరసనగా వామపక్షాలతో కలిసి ఆయన నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. భారత సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. పెట్టుబడిదారీ విధానానికి అంతిమ ఘడియలు సమీపించాయని ఆయన అన్నారు. హెగ్డేవార్ తర్వాత సర్ సంఘ్ చాలక్‌గా వ్యవహరించిన గోల్వాల్కర్ కూడా పెట్టుబడిదారీ విధానం దుర్మార్గాల గురించి రాశారు. పోటీ మార్కెట్‌లు గుత్తపెట్టుబడిదారులను ఏర్పరుస్తాయని జనసంఘ్ అధ్యక్షుడు దీనదయాళ్ ఉపాధ్యాయ కూడా అభిప్రాయపడ్డారు, నిజానికి సంఘ్ సిద్ధాంతకర్తలంతా ఆర్థిక సమానత్వాన్ని ఆశించిన వారే. 1953 జూలై 25న జనసంఘ్ ఆర్థిక విధానాన్ని ప్రకటిస్తూ ఆదాయ వ్యయాల్లో అసమానతలు తగ్గించడం తమ ధ్యేయమని, కొందరి చేతుల్లోనే పరిశ్రమలు కేంద్రీకృతం కాకూడదని చెప్పారు. వ్యక్తులు సంపదను పోగుచేసుకోవడంపై పరిమితి విధించాలని 1972లో గోల్వాల్కర్ అన్నారు. స్వదేశీ జాగరణ్ మంచ్ స్థాపించిన థేంగడీ ఆలోచనా విధానాన్ని ఆ సంస్థ నేతలు ఇప్పటికీ అడపా దడపా వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ప్రపంచీకరణ విధానాల వల్ల అనేక పరిశ్రమలు మూతపడడం, విదేశీ పెట్టుబడులను అనుమతించడంపై నేటి బిజెపి నేత, నాటి స్వదేశీ జాగరణ్ మంచ్ కన్వీనర్ మురళీధర్ రావు నేతృత్వంలో అనేక నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కనీస మద్దతు ధర మూలంగా ద్రవ్యోల్బణం పెరుగుతుందని నీతి ఆయోగ్ సభ్యుడొకరు ప్రకటన చేసినందుకు గత ఏడాది స్వదేశీ జాగరణ్ మంచ్ ప్రధానమంత్రికి లేఖ రాసింది, సాగు చట్టాల విషయంలో కూడా ఈ సంస్థ తన అభిప్రాయాన్ని దాచుకోలేదు. ప్రైవేట్ వ్యాపారులు మార్కెట్ కమిటీల మండీలను అంగీకరించబోరని, రైతులు మండీలకు వెలుపల అమ్మకతప్పని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపింది. కనీస మద్దతు ధరపై రైతులకు కచ్చితమైన హామీ ఇవ్వాలని, ప్రభుత్వమే కాదు, ప్రైవేట్ వ్యాపారులు కూడా రైతుల నుంచి కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనడం చట్టవ్యతిరేకం చేయాలని డిమాండ్ చేసింది. నిత్యావసర వస్తువుల చట్టం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి దారులు, సూపర్ మార్కెట్లు, బడా టోకు వ్యాపారులు నిల్వచేయడంపై ఆంక్షలు ఎత్తివేసినందుకు మంచ్ నిరసన వ్యక్తం చేసింది. ఇదే మోదీ ప్రభుత్వం 22 వేల మండీలను ఏర్పాటు చేస్తామని చెప్పిందని, దాన్ని సత్వరమే అమలు చేయాలని తెలిపింది, లబ్ధిదారులను సంప్రదించకుండా చట్టాలు చేసే అధికారం ప్రభుత్వానికి లేదని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ వ్యతిరేకించే హక్కు ఉంటుందని మంచ్ ప్రస్తుత జాతీయ కన్వీనర్ డా. అశ్వినీ మహాజన్ అన్నారు. క్రోనీ కేపిటలిస్ట్(ఆశ్రిత పెట్టుబడిదారు)లను తాము పెంచి పోషించడం లేదని నిర్మలా సీతారామన్ అంటున్నారు. అయితే టెలికామ్, ఈ కామర్స్, రిటైల్, గోదాములు, విమానాశ్రయాలు, ఓడరేవులు, పునరుత్పాదక ఇంధనం, సౌర శక్తి, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, విద్యుత్ సరఫరా, గ్యాసు పంపిణీ, రక్షణ, వంటనూనెలు, ఆహార పదార్థాలు, పళ్లు, రియల్ ఎస్టేట్, ఆర్థిక సేవలు, గృహరుణాలు, మెట్రో, రైల్వే, డాటా కేంద్రాలు, థర్మల్ విద్యుత్, బొగ్గు వంటి సహజ వనరులు మొదలైన అనేక రంగాలకు చెందిన కంపెనీలు ఇవాళ దేశంలో రెండు మూడు బలమైన వ్యాపార సంస్థల చేతుల్లో ఉన్నాయి. గత ఆరేళ్లలో ఆ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా బలోపేతం అయ్యాయి. వాటికి, విదేశీ సంస్థలకూ ఉన్న సంబంధాల వల్ల వాటిని బహుళ జాతి గుత్త పెట్టుబడిదారీ సంస్థలుగా అభివర్ణించడం అతిశయోక్తి కాదు. వీటి వల్ల దేశంలో చిన్న, మధ్యతరహా సంస్థలు, అసంఘటిత కిరాణాషాపులు, మెడికల్ హాల్స్, వినియోగదారులు, రైతులకు జరిగే నష్టాల గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి. ఆ రెండు మూడు సంస్థల ప్రాబల్యం దేశ భద్రతకు ముప్పుగా కూడా పరిణమించే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు లాంటి ఘన చరిత్ర, ప్రజల రక్తస్వేదాలతో తడిసిన సంస్థల అమ్మకం గురించి నిరసనలు తెలిపితే అది అరణ్య రోదన కాక మరేమవుతుంది? ఎవర్ని మభ్యపెట్టేందుకు రకరకాల పార్టీలు ఇచ్చిన వినతిపత్రాలను హోంమంత్రి, ఆర్థికమంత్రి తీసుకుంటున్నారు? ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గం కార్పొరేట్ ఏజెంట్ల మంత్రివర్గంగా కనిపిస్తుందని ఒక నాయకుడు వ్యాఖ్యానిస్తే ఆశ్చర్యం కలగలేదు. సమాజంలో చివరన ఉన్నవారికి మేలు చేయాలనే అంత్యోదయ సిద్ధాంతాన్నే తాము అమలు చేస్తున్నాం అని నిర్మలా సీతారామన్ అంటున్నారు కానీ ప్రస్తుతం మొదట, చివర పంక్తిలో కార్పొరేట్లే నిలుచున్నట్లు అర్థమవుతోంది. వాజపేయి, అద్వాణీ లాంటి నేతలు కింది స్థాయి నుంచి వచ్చారు కనుక సంఘ్ పరివార్‌కు చెందిన ఆర్థిక నిపుణులు, థేంగడీ లాంటి నేతల మాటలకు ఏదో ఒక స్థాయిలో తల ఒగ్గారు. అద్వాణీ కూడా ఒకప్పుడు భారతీయ మజ్దూర్ సంఘ్ నుంచి వచ్చిన వారే. అప్పుడంటే బిజెపి మొత్తం సంఘ్ పరివార్‌లో ఒక అనుబంధ సంస్థగా ఉండేది. ఇప్పుడు బిజెపికి మోదీ వంటి బలాఢ్యుడైన నాయకుడు లభించడంతో సంఘ్ పరివార్‌లో ఉన్న మిగతా సంస్థలు ఆ పార్టీకి అనుబంధంగా మారాయనడంలో అతిశయోక్తి లేదు.

సంధ్య అల్పిత...

## అమ్మ !

మేడ మిద్దెలో ఉన్నా !

పూరి గుడిసెలో ఉన్నా !

మహా రానులైనా !

పేదరాలైనా!

మాతలంతా ఒక్కటే .

వెన్న ముద్దలు తిన్నా !

జొన్న ముద్దలు తిన్నా!

అమ్మ చేతి ముద్ద!

అమృతం కన్న మిన్న.

పట్టు పరుపు కన్న !

కటిక నేలకన్న !

అమ్మ ఒడి ఎంతో మిన్న.

నిదుర పుచ్చే వేల !

జోల పాడే అమ్మ !

పాటెంత మధురమో ...

వెండి గిన్నెల కన్న !

మట్టి మూకుల కన్న !

బొడ్డు గిన్నెల నెయ్యేసి !

గోరు ముద్దలు తినిపించే

అమ్మ ఎంతో మిన్న.

– ప్రణతి తాల్క
తార్నాక

**Sandhya Alipta's కవితలు శీర్షికలో ఇక పై అన్ని కవితల ప్రచురణ కొనసాగుతుంది.**

• • • • • • • • • • • • • • • • • • • • • • • •

**"మనసు దాచిన పదాలు" శ్రీర్షికకు అందిన కవితలకు కాంప్లిమెంట్స్ వంపబడును. మీ పూర్తి చిరునామా sandhya.n.ipr @gmail.com కు పంపవలెను.**

# ఈ వైరుధ్యాల జీవితం ఇంకెంత కాలం?



నేనుభారతీయుణ్ణని గర్విస్తాను. చాలా తీవ్రమైన జాతీయవాదిని. మహా దేశభక్తుణ్ణి. క్రికెట్, హాకీ, బ్యాడ్మింటన్, చదరంగం ఇతర క్రీడలు ఎందులోనైనా కావచ్చు, భారతీయులు గొప్పగా రాణిస్తే నా హృదయం ఉప్పొంగుతుంది. అమెరికా, బ్రిటన్ సహా ప్రపంచంలోని ఏ దేశంలోనైనా భారతీయులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే గర్వంతో పులకించిపోతాను. అన్నింటికంటే ముఖ్యమైనదేమిటంటే, మువ్వన్నెల జెండా రెపరెపలు కనిపిస్తే నా మనసు రెక్కలు విచ్చుకుని గాల్లో తేలిపోతుంది. జన గణ మన, వందేమాతరం గీతాలు చెవులను సోకితే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. అంతేకాదు, ప్రతి ఏటా జనవరి 26న న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతుల్ని, దేశం సాధించిన ఘన విజయాల్ని వీక్షించేందుకు ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తాను. ఆ విజయగర్వంతో నా హృదయమంతా నిండిపోతుంది. అయితే ఈ ఏడాది మాత్రం అన్నింటికంటే భిన్నమైనది. నాకు గుర్తున్నంతవరకూ మొట్టమొదటిసారి గణతంత్ర దినోత్సవాల్లో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ రెండు రకాల కవాతులు జరిగాయి. ఒకటి జై జవాన్ కవాతు, రెండోది జై కిసాన్ కవాతు! మొదటిది ఏటా గణతంత్ర దినోత్సవం నాడు చూసేదే. రెండోది మాత్రం రైతుల ట్రాక్టర్ ర్యాలీ. మూడు సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ కర్షకులు చేసిన కవాతు. ఈ 'రెండు కవాతుల కథ'ని మనం బాబాసాహెబ్ డాక్టర్ అంబేడ్కర్ పదునైన సునిశితమైన మాటల్లో అర్థం చేసుకోవచ్చు. భారతదేశంలో చాలా లోతుగా వేళ్ళూనుకున్న సామాజిక, ఆర్థిక అసమానతలను సమకాలీన చరిత్రలో బాబాసాహెబ్ అర్థం చేసుకున్నంత నిశితంగా అర్థం చేసుకున్నవారు అతి స్వల్పం. సంపద పునఃపంపిణీ దిశగా సమూల మార్పు తీసుకురావడంలో సామాజిక, రాజకీయ సంస్కృతుల వైఫల్యాన్ని కూడా ఆయనలాగ అర్థం చేసుకున్నవారు అతి తక్కువమంది. అందుకే ఆయన ఇలా హెచ్చరించగలిగారు: "1950 జనవరి 26వ తేదీన మనం ఒక వైరుధ్యాల మయమైన జీవితంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయంగా మనకు సమానత్వం ఉంటుంది. కానీ సామాజికంగా, ఆర్థికంగా మాత్రం అసమానత్వం కొనసాగుతుంది. రాజకీయాల్లో ఒకే మనిషి, ఒకే ఓటు, ఒకే ఓటు, ఒకే విలువ అనే సూత్రాన్ని మనం గుర్తిస్తాం. సామాజిక, ఆర్థిక జీవితా?ల్లో మాత్రం, ప్రస్తుత సామాజిక ఆర్థిక వ్యవస్థల తీరుతెన్నుల వల్ల, ఒకే మనిషి, ఒకే విలువ అనే సూత్రాన్ని తిరస్కరిస్తూనే ఉంటాం". ఈ వైరుధ్యాల జీవితానికి రిపబ్లిక్ దినోత్సవానికి ముందూ, ఆ రోజునా కొనసాగిన సంక్షోభమే తార్కాణం. మన దేశంలో సింహభాగమైన ఒక వర్గానికిదేశ పౌరులకి కనీస మర్యాదపూర్వకమైన జీవితాల్ని అందియ్యటంలో తీవ్రంగా వెనకబడ్డామని ఈ సంక్షోభం తెలియజెప్పుతోంది. కరోనా మహమ్మారి విజృంభణతో ఈ వర్గంలో ఇప్పటికీ ఎలాంటి ప్రయోజనాలూ పొందని, దయనీయమైన, దురదృష్టకరమైన జీవితాలను వెళ్ళదీస్తున్న సమూహాలు దుర్భర జీవితాల్ని గడిపాయి. దీన్ని మన దేశంలో అందరూ అలవాటైన, అతిసర్వసాధారణమైన విషయంగానే పరిగణించారు. అంతేకాదు, సంక్షోభ సమయాల్లో ఎలాంటి సన్నద్ధత లేని మన ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కూడా కట్టెదుట కనిపించింది. ముఖంమీద కొట్టినట్టు చెప్పాలంటే, మనదేశం కరోనా కాలంలో సాంఘికంగా, ఆర్థికంగా 'సామాజిక దూరాన్ని' సంపూర్ణంగా పాటించిందని ఇటీవల వైరస్‌పై వెలువడిన ఒక నివేదిక వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం, అపారమైన సంపదతో తులతూగే భారతీయ సంపన్నులందరూ ఈ లాక్‌డౌన్ సమయంలో తమ సంపదను 35శాతం మేరకు వృద్ధి చేసుకున్నారు. ఆ విధంగా అమెరికా, చైనా, జర్మనీ, రష్యా, ఫ్రాన్స్ దేశాల సరసన భారతదేశం స్థానం సంపాదించుకుంది! ఇలా సంపద తాండవిస్తున్న సమయంలో కూడా ప్రభుత్వం, నాగరిక పౌర సమాజం అణగారిన సమూహాలను మాత్రం వారి మానాన వారిని బతకమని వదిలేశారు. వాళ్ళని పట్టించుకోవడానికి బదులు, దేశభక్తి భావనను ఉత్సవంగా జరుపుకున్నారు, జాతీయవాద కథనానికి విచ్చలవిడి ప్రచారం చేశారు. పునాదిస్థాయిలో దేశాన్ని నిర్మించే, ప్రతి నిత్యం దేశ నిర్మాణంకోసం కష్టించే విస్తారమైన వర్గాలు తమ జీవితాల్ని మెరుగుపరచుకోవడానికి అతికొద్దిమంది అయిన ఉన్నత వర్గాలమీద ఆధారపడుతున్నారు. ఆ సమూహాలను, ఆ వర్గాలను అలా ఆకలిలోకీ, ఆవాసలేమిలోకీ నెట్టివేసినందుకు దేశం మాత్రం ఏమీ చింతించడం లేదు! వారిని అభివృద్ధికి దూరం చేయడమేగాక వారిపై ఇప్పుడు జాతి వ్యతిరేకులని ముద్రలు వేస్తున్నాం. దీనికి ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులపై గూండాలని, ఉగ్రవాదులని ముద్రలు వేయడాన్ని మించిన అత్యుత్తమ ఉదాహరణ మరొకటి దొరకదు. నాకు గుర్తున్నంతవరకూ పార్లమెంటులో ఆమోదించిన ఏ శాసనాన్నీ ఇప్పటివరకూ అమలు చేయకుండా వాయిదా వేసిన దాఖలాలు లేవు. ఒకవేళ రాబోయే రెండేళ్ళలో పంజాబ్ ఎన్నికలుంటాయి కాబట్టి ఈ రెండేళ్ళలో దాన్ని అధిగమించడానికి ఒక ప్రణాళిక రూపొందించుకోడానికి వీలుంటుందనే ఆలోచన మోదీ ప్రభుత్వానికి ఉందేమో! ఎన్నికలు, అధికారం... ఈ రెండే ముఖ్యమా? అన్నదాతల జీవితాలకు ఎలాంటి విలువా లేదా? రైతులు, వ్యవసాయ కార్మికుల విజ్ఞప్తులను, డిమాండ్లను పరిష్కరించడంకంటే గొప్ప జాతీయ ప్రాధాన్యం ఇంకేముంది? రైతు ఆత్మహత్య చేసుకున్నాడంటే, నైతికంగా దేశం ఆత్మహత్య చేసుకున్నట్టే. అయితే మొత్తంగా రైతులను, రైతు కూలీలను, నిర్లక్ష్యానికి గురైన వర్గాలను ఈ వైరుధ్యాల జీవితం నుండి బయటకు తీసుకురావడానికి పరిష్కారం లేదా అంటే, ఉంది. వారి అసమానతల జీవితాల్ని, అసహనాన్ని అంతమొందించడానికి ఉపయోగపడే ఏకైక ఆయుధం 'విద్య'. కానీ దీన్నే దశాబ్దాలుగా పక్కకునెట్టేశారు. కరోనావల్ల విద్యారంగం మరింతగా బలహీనపడిపోయింది. సామాజిక న్యాయం సాధించే దిశగా వేసే తొలి అడుగు ఏదైనా ఉంటే అది, అణచివేతకు గురైన వర్గాలకు విద్యారంగంలో తక్షణం సమానత్వం నెలకొల్పడమే. నా తండ్రి పుంజాల శివశంకర్ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మంత్రివర్గాల్లో కేంద్రమంత్రిగా ముఖ్యమైన శాఖల్లో ఉంటూ, సామాజిక న్యాయ సాధన లక్ష్యం కోసం అవిశ్రాంత పోరాటం చేశారు. మండల్ కమిషన్ నివేదిక అమలును నిర్లక్ష్యం చేయవద్దని ఆయన చాలా గట్టిగా నాటి ప్రధాని వి.పి.సింగ్‌ను డిమాండ్ చేశారు. ఆ సమయంలో ప్రతిపక్ష నాయకుడిగా శివశంకర్ అనేక రాజ్యాంగపరమైన, న్యాయపరమైన అంశాలను లేవనెత్తి వివరణలు ఇచ్చారు. దానివల్ల మండల్ కమిషన్ నివేదిక ఏ ఒడిదుడుకులూ లేకుండా సజావుగా అమలు చేయడానికి వీలు కలిగింది. 1990 ఆగస్టు 8వ తేదీన, శివశంకర్ రాజ్యసభలో మాట్లాడుతూ, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగంలోని 15(4) నిబంధన ప్రకారం కేంద్రీయ విద్యా సంస్థల్లో ఐఐటిల్లో, వైద్య కళాశాలల్లో, అదే తరహాలోని ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో విద్యాపరమైన సౌకర్యాలు సమకూర్చాలని కోరారు. మరి దాన్ని పూర్తిగా ఎందుకు నిర్లక్ష్యం చేశారు? ఆ రాజ్యాంగ నిబంధనను అమలు చేయడంలో ఎందుకు ?జాగ్రత్తలు తీసుకోలేదు? అలాంటప్పుడు వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలు తమను తాము సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎలా తీర్చిదిద్దుకోగలరు? 16(4) రాజ్యాంగ నిబంధనలో పేర్కొన్న విధంగా ఎలా మంచి ఉద్యోగాలు పొందటానికి పోటీ పడగలరు? వారికి ప్రభుత్వాలు విద్యాసంస్థల్లో ప్రాధాన్యం ఇవ్వకపోతే వారి జీవితాలెటుపోతాయి? ఈనాటికీ విద్యాసంస్థల్లో, ఉద్యోగాల్లో ఓబిసి రిజర్వేషన్లను పూర్తిగా అమలు చేయలేదు. స్కూలుస్థాయిలో విద్యకు స్వస్తి పలకడం ఇంకా హెచ్చుస్థాయిలో కొనసాగుతూనే ఉంది. మంచి జీవితాలు పొందటానికి విద్య కావాలనే అట్టడుగువర్గాల కోరికను ప్రభుత్వాలు నిర్లక్షం చేసి ప్రైవేటు విద్యకు పునాదివేశారు. చివరకు ప్రైవేటు విద్య వ్యాపారంగా మారి అట్టడుగువర్గాల జీవితాల దోపిడీకి ప్రభుత్వమే పరోక్ష కారణంగా మారింది. ఒక మానవ సమాజాన్ని రూపొందించాలంటే, మానవత్వం పరిమళించాలి. సమానత్వ సాధనకు తక్షణ అవసరం మానవతాదృ క్పథంతో కూడిన కృతనిశ్చయమే. నాకు బాగా ఇష్టమైన, బాగా గుర్తుకు వచ్చే పదం రాజ్యాంగం పీఠికలో రాసిన సమానత్వం అనే పదం. రాజ్యాంగాన్ని రచించిన ఏడు దశాబ్దాల తర్వాత కూడా ఇప్పటికీ దానికోసం ఆశగా ఎదురు చూస్తూనే ఉన్నాను.

# క్రీడాకారులు ప్రతిభను చాటాలి



వలిగొండ ప్రజాపాలన గ్రామీణ క్రీడలతో క్రీడాకారులలోని సృజనాత్మకతను,స్నేహ భావాన్ని పెంపొందించవచ్చుని సీనియర్ పాత్రికేయులు కలుకూరి రాములు అన్నారు.బుధవారం మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో కామ్రేడ్ కలుకూరి బిక్షపతి వెంకటమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్ తో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వివిధ స్థాయిల్లో నిలపడానికి దోహదం చేస్తాయని క్రీడాకారులు శారీరక ధృఢత్వంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు.అదేవిధంగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయలతో గ్రామీణ క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు.క్రీడలు క్రీడాకారుల యొక్క ప్రతిభను చాటడానికి మాత్రమేనని వ్యక్తిగత స్వార్థానికి ఆస్కారం లేకుండా స్నేహభావంతో ఆటలు ఆడాలనే ఆయన సూచించారు.అంతకుముందు స్టేడియం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా వెల్వర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ దాతలు కలుకూరి రాములు, రాజు,కలుకూరి ఎల్లయ్య,టోర్నమెంట్ నిర్వాహకులు నాగిళ్ల రాము,టిఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పిట్టల విజయలక్ష్మి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు,వార్డు మెంబర్లు బూడిద బిక్షమయ్య,కడవేరు సరోజ,కడవేరు యాదగిరి,ఎడవెల్లి యాదయ్య,బూడిద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 17, ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఇ జన్మదిన సందర్భంగా భద్రాచలం పట్టణంలోని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే టిఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ తెల్లం వెంకట్రావు . తుమ్మలపల్లి ధనం . యశోద నగేష్. అరికెల తిరుపతిరావు. రత్నం రమాకాంత్. రత్నం రజనీకాంత్ . మరియు యు.టి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రతి గ్రామంలో కేసీఆర్ పుట్టిన రోజున వేడుకలు



బీరుపూర్, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన: బీరుపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజున కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మరమేష్ తహశీల్దార్ అరిఫుద్దీన్ ఎంపీడీవో మల్లారెడ్డి ఎస్ఐ అనీల్ కుమార్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పులుమద్ది గ్రామంలో కోటివృక్షార్చన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి 17 ( ప్రజాపాలన ) : ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ చాలెంజ్ లో భాగంగా సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని ప్రారంభించామని సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ మండలానికి చెందిన పులుమద్ది గ్రామంలో సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి కనీసం ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. పచ్చందాల హరివిల్లు గ్రామంగా తీర్చి దిద్దుదామని పిలుపునిచ్చారు. పచ్చని చెట్ల ద్వారా ఆక్సీజన్ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గయాజ్, బోయిని శ్రీనివాస్ ముదిరాజ్, గ్రామస్థులు బందెల్లి, రాములు, భుజంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి శ్రీధర్ రెడ్డి కి కృతజ్ఞతలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 17, ప్రజాపాలన : జూలూరుపాడు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు చిలుకూరి రమేష్ ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి నియమించడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్నీ) ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేంకట కృష్ణారావు ,కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు లక్ష్మ అగర్వాల్, హరహర,సతీష్, శ్రీనివాస్ మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు శాలువాతో సన్మానం చేశారు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోనేరు నాగేశ్వరరావు,బిజెపి జిల్లా కోశాధికారి నున్న రమేష్, బీజేపీ జిల్లా కిసాన్మోర్చా ఉపాధ్యక్షుడు మదినేని సతీష్ ,జూలురుపాడు మండల అధ్యక్షుడు సిరపురపు ప్రసాద్, వుర్లమెట్టి రవి, భూక్య రాజేష్, మరియు జిల్లా నాయకులు, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా చిలుకూరి రమేష్ మాట్లాడుతూ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కి, మరియు ఈ పదవి రావడం కోసం కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు చిలుకూరి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి:మందకృష్ణ మాదిగ



అశ్వారావుపేట ప్రజా పాలన: అశ్వరావుపేట మండలంలోని నందిపాడు గ్రామానికి చెందిన పద్దంనాగమణి కుటుంబాన్ని మంగళవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాక్సిన్ వికటించి మరణించిన పద్దం నాగమణి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోని రూ 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, అలాగే పిల్లల చదువులు ప్రభుత్వమే భరించాలని అన్నారు. ఆమె కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అన్ని విధాలా తోడుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశ్వారావుపేట మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడునార్లపాటి సుబ్బారావు,నార్లపాటి సత్యం,గాలంకి అశోక్, అంగన్వాడి టీచర్స్ విజయ, అనసూర్య నాయకులు, టీచర్లు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలి:సిపిఎం



వలిగొండ ప్రజాపాలన పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో భువనగిరి-నల్గొండ రహదారిపై రాస్తారోకో నిర్వహించిన అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,సిపిఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య,జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు,పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను భారీగా పెంచి సామాన్యులకు ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు పెడుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్,డీజిల్,ధరలపై 51% ట్యాక్సీల రూపంలో వాటా తీసుకుంటున్నారని అన్నారు. పేదలు కనీసం వంట గ్యాస్ సిలిండర్ ను కొనుకోలేని స్థితిలో 900 రూపాయలకు పెంచారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలు వెంటనే తగ్గిచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)జిల్లా నాయకులు శీలం స్వామి పాల్గొని మద్దతు ఇవ్వగా సిపిఎం మండల కమిటి సభ్యులు కూర శ్రీనివాస్,మెరుగు వెంకటేశం, కల్కురి రామచందర్,కందాడి నర్తిరెడ్డి నాయకులు కవిడే సురేష్,ధ్యానబోయిన యాదగిరి, వెల్మకన్నె బాలరాజు,దుబ్బ లింగం,బీమనబోయిన జంగయ్య,మారబోయిన నర్సింహా,కొంతం తిర్మల్ రెడ్డి, ఆంగిటి దేవేందర్ రెడ్డి,వడ్డమాని మధు,గూడూరు బుచ్చిరెడ్డి,గోగు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్



అశ్వారావుపేట ప్రజా పాలన: అశ్వారావుపేట మండలం లో పేరాయి గూడెం పంచాయతీ లోని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు సందర్భంగా పేరాయి గూడెం సర్పంచ్ సుమతి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో ఎం డి ఓ %ణ% విజయ, ఈ ఓ ఆర్ డి సీతారామరాజు, ఏపీవో శ్రీనివాసరావు, ఇ సీ రామచంద్రరావు ఉ పసర్పంచ్ తగరం జగన్నాథం, సెక్రెటరీ శ్రీరామ్ మూర్తి,టి ఎ వెలేటి ప్రేమ్ కుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి



అశ్వారావు పేట ప్రజాపాలన: అశ్వారావుపేట పీఎస్ పరిధిలో పేరాయి గూడెం గ్రామానికి చెందిన నార్లపాటి వెంకట నాగేశ్వరరావు గత ఎన్ని రోజుల క్రితం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తెల్లవారుజామున ఆక్సిడెంట్ జరిగినది ,అప్పటి నుండి కిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది అతని మృతికి కుటుంబ సభ్యులు, సిఐ ఉపేంద్ర రావు,సిబ్బంది, స్నేహితులు రాంబాబు, రవీంద్ర, సోమయ్య, వెంకటేశ్వరరావు, తదితరులుఒక మంచి వ్యక్తి కోల్పోయమని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పెట్రోల్ డీజిల్ ధరలు ను వెంటనే తగ్గించాలి:సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం .ప్రజా పాలన :బుధవారం జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరల కు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల వెన్ను వీరు చడంలో భాగంగానే ఈ యొక్క ధరల పెరుగుదల అని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కానీ రైతులకు గిట్టుబాటు ధర గాని ఏమీ ఇవ్వకుండా ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన టువంటి ధరలను ఏవైతే ఉన్నాయో వాటిని తగ్గించాలని లేనియెడల న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎం సంజీవ్ పార్టీ నాయకులు నరసింహ కృష్ణచంద్రయ్య రామకృష్ణ భగవాన్ జోహార్ లాల్ సంధ్యా లచ్చమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



వలిగొండ ప్రజాపాలన మండల కేంద్రంలోని లలిత కలెక్షన్ వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా కేసీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపూరి కవిత రైతుబంధు మండల కోఆర్డినేటర్ మమతా నరేందర్ రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దేగల పాండరి మామిడ్ల రత్నయ్య,గుర్రం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం: ప్రజా పాలన :ములకలపల్లి లో ప రి ది. లో గ ల ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకల ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణా గాంధీ తెలంగాణా సాధించిన యోధుడు తెలంగాణా ని అభివృద్ధి లో నడిపిన ఘనుడు తెలంగాణా రైతుల పాలిట దేవుడు నిగర్వి నిరాడంబరుడు తెలంగాణ సీఎం కేసీఆర్ గారి పుట్టినరోజు సంబరాలు అంబరాన్ని అంటాయ్ ములకలపల్లి మండలంలోని %తీం% మండల అధ్యక్షుడు మొరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి %ఎమ్తీ% గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారంపూడి అప్పాలు, ఎంపీపీ మట్ల నాగమణి, సోయం చిన్నారి, సుబ్రహ్మణ్యం పుష్పల చంద్రరావు, శనగపాటి సీతారాములు ,ఎంపీటీసీ మెహ్రా, ఉప సర్పంచ్ శనగపాటి అంజి, యలమంచిలి సునీల్, నాగళ్ల వెంకటేశ్వరవు, ఎంపీపీ నాగమణి,వెలకం వెంకటేష్, సర్పంచ్ సున్నం సుధాకర్, సర్పంచ్ కారం సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపీ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన : ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ, అసెంబ్లీ ఎన్నికలకు భిన్నంగా ఉంటాయని ఈ విషయాన్ని ప్రతి ఒక్క బూత్ అధ్యక్ష్యులు, కార్యకర్తలు ఓటర్లకు అర్థం అయ్యే విధంగా వివరించి క్షేత్ర స్థాయిలో ఉత్సాహంగా పని చేయాలని బిజెపి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి గజ్జల యోగనంద్ పిలుపునిచ్చారు. బుధవారం తార నగర్ లోని గొల్లపల్లి రాంరెడ్డి గార్డెన్స్ లో శేరిలింగంపల్లి మరియు చందానగర్ డివిజన్ లు సంయుక్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. చందనగర్ డివిజన్ అధ్యక్షులు రాంరెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు రాజు శెట్టి కురుమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంఛార్జి దేవర కరుణాకర్ కురుమ , గజ్జల యోగనంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాచరణ, విధివిధానాలపై, బూత్ కమిటీ ల ఏర్పాటు తదితర విషయాలపై దిశానిర్దేశం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మన బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్సీ లను మరో సారి చట్ట సభలకు పంపే బాధ్యత మన అందరి పైన ఉందని నాయకులందరూ సమిష్టిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా చందనాగర్ డివిజన్ అధ్యక్షులు రాంరెడ్డి అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం కోసం 25,000 రూ. సమర్పించారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు జ్ఞానేంద్ర ప్రసాద్, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు రమేష్ సోమిశెట్టి , మారం వెంకట్ , రాఘవేంద్రరావు ,ఎల్లేశ్ ,కసిరెడ్డి సింధు రెడ్డి,కాంచన కృష్ణ, శివకుమార్ గారు , వేణు ,చిట్టా రెడ్డి ప్రసాద్ ,సత్య కురుమ ,ప్రశాంత్ చారి , నారాయణరెడ్డి ,చంద్రమౌళి ,చంద్రమోహన్ మరియు డివిజన్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రజా పాలన న్యూస్ సుజాతనగర్ మండల పరిధిలో నాయకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలోభాగంగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీచైర్మన్ శ్రీ బత్తుల వీరయ్య . గ్రామ సర్పంచ్ నాగ రాజేశ్వరి గారు సెక్రెటరీ కృష్ణ కుమారి వార్డ్ నెంబర్లు మరియు మండే చంటి చల్ల నాగేశ్వరావు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు



## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన మంద కృష్ణ



అశ్వారావుపేట ప్రజాపాలన: అశ్వారావు పేట పియస్ లో పని చేసి మృతి చెందిన కానిస్టేబుల్నార్లపాటి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని మంగళవారం రోజు అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పరామర్శించారు .కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు,ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్త గూడెం యమ్మార్పియస్ జిల్లా నాయకులు కోలేటి పకీరయ్య ,అశ్వారావుపేట ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నార్లపాటి సుబ్బారావు, నార్ల పాటి సత్యం ,అశోక్ ,అయినంపూడి నాగరాజు ,జుజ్జారపు రాంబాబు,తగరం యర్రయ్య, నార్లపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అపరభగీరధుడు జన్మదిన వేడుకలు

## రెండో వార్డులో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత







మధిర, ఫిబ్రవరి 17, ప్రజాపాలన :మున్సిపాలిటీ పరిధిలో రెండో వార్డులో కేసీఆర్ జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ఘనంగా నిర్వహించారు. ముందుగా కోటి వృక్షఅర్చనలో భాగంగా ఫైర్ స్టేషన్ ముందు ఖాళీ స్థలంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాంధవుడు, అపరభగీరథుడు, కారణజన్ముడు, బంగారు తెలంగాణ నిర్మాత.. సీఎం కేసీఆర్ నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ ప్రజలకు, రైతులకు సంక్షేమం పథకాలు కొనసాగించాలని భగవంతుని కోరినట్లు తెలిపారు. టిఆర్ఎస్లో టి అంటే ట్రాలీ, ట్రక్కు, ట్యాంకర్ అని పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాస రావు, కార్యదర్శులు అరిగా శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, ఎర్రగుంట లక్ష్మి, దిరావత్ మాధవి, గద్దల మాధురి, మేడికొండ కళ్యాణి, బిక్కి అనిత, కో ఆప్షన్ సభ్యులు కొటారి రాఘవరావు, షేక్ ఖాసిం, మొండితోక జయకర్, ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి, రేగళ్ళ సాంబశివరావు, శీలం వెంకట రెడ్డి, కనుమూరు వెంకటేశ్వరరావు, తోగారు ఓంకార్, ఎర్రగుంట రమేష్, ముత్తవరపు ప్యారి,ఎస్.డి ఖాదర్, మేడికొండ కిరణ్,విగ్నేశ్వర ఆలయ చైర్మన్ పుచ్చకాయల సీతారావయ్య, ములకలపల్లి వినయ్ కుమార్, కపిలవాయి జగన్ మోహన్ రావు, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు భోగ్యం ఇందిరా, శ్రీనివాసరాజు, ఆలయ ధర్మకర్త గుగులోతూ కృష్ణ ,ఎంబీసీ మధిర ఇంచార్జ్ కంభం శివకృష్ణ, అబ్బూరి రామన్, మైనార్టీ నాయకులు సయ్యద్ మీరూకాసిం, జె.వి.రెడ్డి, రెండవ వార్డు టిఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దెందుకూరు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం

ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు

తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన సందర్భంగా ఈ రోజు వసంతమ్మ సేవా సధనంలోని మానసికవికాలాంగ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీర్ఆఎస్ పార్టీ నాయకులు మాట్లా డుతూ. మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ కోసం పోరాడి రాష్టం తెచ్చిన నాయకుడు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతాం గానికి గతంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విదంగా నమూలమైన మార్పులు తీసుకువచ్చి దేశానికే దిక్కుసూచి గా వున్నారు అని. కొనియాడారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలి అని కోరుకుంటాన్నాం అని తెలియచేసారు ఈ కార్యక్రమంలో దెందుకూరు ఎంపీటీసీ అల్లు రమాదేవి.కొల్లూరి శ్రీను.మాదాల శరత్.గ్రామశాఖ అధ్యక్షుడు అంకబాబు, ఉద్దండు, మాజీ సర్పంచ్ పగడిపల్లి వెంకటేస్వరలు, నెలకుదిటి సత్యనారాయణ, గుర్రం అచ్యుతరావు,పగడిపల్లి రాములు, కందుకూరి నాగబాబు, శ్రీను,మంగముడి వెంకయ్య, రామకృష్ణ, మాధవరావు,కొల్లూరి బాబు,బ్రమ్మయా, తరుణ్, వెంకటప్పయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈరోజు కెసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటుతున్న సర్పంచ్ మార్తా నరసింహారావు గారు గ్రామ శాఖ నమోదు లక్ష్మణరావు గుమస్తా



గోపాలకృష్ణ హెడ్ మాస్టర్ ఆదినారాయణ గారు నాగేశ్వరావు గారు మటూరు గ్రామంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మొక్కలు నాటిన సర్పంచ్ లీలావతి గారు , ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వరరావు గారు , నాగేశ్వరరావు గారు , మరియు గ్రామ ప్రజలు: కేసీఆర్ జన్మదిన సందర్భంగా వెంకటాపురం గ్రామంలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ ధీరావత్ లక్ష్మి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ గారి జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియపరుస్తూ మొక్కలు నాటిన రామాలయం చైర్మన్ దొడ్డ మురళి కమిటీ సభ్యులు ఆవుల రామకృష్ణ మరియు బాణాల శంకరాచారి: ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 67వ జన్మదినం సందర్భంగా టి ఎస్ ఆర్ టి సి మధిర డిపో నందు డిపో మేనేజర్ శ్రీ దేవదానం గారి ఆధ్వర్యంలో డిపోలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర డిపో గ్యారేజి ఇంచార్జ్ శ్రీ వి. వెంకటేశ్వర్లు గారు,ఆఫీస్ సిబ్బంది,గ్యారేజి సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని వంద మొక్కలు నాటడం జరిగినది.: ఆతుక్కూర్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రీ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ శ్రీ అబ్బూరి సంధ్యారాణి రామకృష్ణ గారు మొక్కలు నాటినారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీ శ్రీధర్ రెడ్డి గారు ,వార్డ్ మెంబెర్ లాలాసాహెబ్ ,మీనుగు శంకర్ పాల్గొన్నారు



## వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కుట్టుమిషన్లు మరియు గ్రైండర్లు పంపిణీ కార్యక్రమం

మధిర, ఫిబ్రవరి 17, ప్రజాపాలన : వాసవి ట్రస్ట్ (బెంగుళూరు) వారి ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణమునందు గాంధీ చౌక్ లోని సాయిబాబా దేవాలయం ప్రాంగణము నందు 50% సబ్సిడీ తో ఏర్పాటు చేసినటువంటి కుట్టుమిషన్లు మరియు గ్రైండర్లు నిరుపేద మహిళలకు అందజేయడం జరిగినది.వాసవి ట్రస్ట్ మధిర బాధ్యులు కుంచం కృష్ణారావు గారి సహకారంతో ఖమ్మం, మధిర, చింతకాని లకు సంబంధించిన అర్హులైన నిరుపేద మహిళలకు వాసవి ట్రస్ట్ కార్యదర్శి రాయపూడి రమేష్ గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు గా పాల్గొన్న రవాణా శాఖ మాత్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారు, ప్రముఖ సినీ నటులు శ్రీకాంత్ గారు మరియు శివాజీరాజా గార్ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుంచం కృష్ణారావు గారు మాట్లాడుతూ త్వరలోనే మరికొంతమంది అర్హులైన నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు మరియు గ్రైండర్లు 50% సబ్సిడీ తో ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి ట్రస్ట్ కార్యదర్శి రాయపూడి రమేష్, వాసవి ట్రస్టు మధిర బాద్యులు కుంచం కృష్ణారావు, దోసపాటి కళ్యాణ్ వెంపటి రంగా, చింతకాని మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, వికాస తరంగిణి మధిర శాఖ ప్రధాన కార్యదర్శి కోమటీడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారులి

## కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమం



మధిర, ఫిబ్రవరి 17, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు తెలంగాణ హరితహారం సంకల్పంతో ఈరోజు మధిర మడుపల్లి మున్సిపాలిటీలో రైతు వేదిక ఆవరణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత గారు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శీలం వెంకటరెడ్డి గారు ఆరో వార్డు కౌన్సిలర్ తోగరు వరలక్ష్మి ఓంకార్ గారు, ఐల్లూరి ఉమామహేశ్వర్ రెడ్డి, రేగళ్ళ సాంబశివరావు,పారుపల్లి భద్రరావు,కంభం శివకృష్ణ,చింతల వెంకటేశ్వర్లు,వేల్పుల నాగరాజు, లోకనాథం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వక్షార్చన కార్యక్రమం





మధిర, ఫిబ్రవరి 17, ప్రజాపాలన : ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామం లో కెసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన కోటివృక్షార్చన కార్యక్రమం లో భాగంగా బనిగండ్లపాడు గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా పుల్లా రెడ్డి గారు, గ్రామ అధ్యక్షుడు నీలం రవి గారు, మండల మహిళా అధ్యక్షురాలు శీలం ఉమా మహేశ్వరి గారు, పెద్ద గోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కి రెడ్డి గారు, యెన్నం సత్యనారాయణ రెడ్డి గారు, వెంకట్రావు గారు, బాణాల రామకోటయ్య గారు, ఎదురు కృష్ణారెడ్డి గారు, వార్డు మెంబరు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు పలువురు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎర్రుపాలెం మండలం లో కెసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష గారు, జడ్పీటీసీ శీలం కవిత గారు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మొగిలి అప్పారావు గారు, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి గారు వైస్ ఎంపిపి రామకోటయ్య గారు, డి సి సి బి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావ రామకృష్ణ గారు, ఎంపీటీసీ కత్తులు గారు, గ్రామ అధ్యక్షుడు రాము గారు, మండల మహిళా అధ్యక్షురాలు శీలం ఉమా మహేశ్వరి గారు, మండల కార్యదర్శి నారాయణ గారు, బాబుషా గారు, బాజీ గారు, చిరంజీవి, రవి, పంపి శివ, తిరుపతి రావు గారు, బాలాజీ, పలువురు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



మధిర, ఫిబ్రవరి 17, ప్రజాపాలన :జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్వరలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హులైన వారు రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కళాకారుల ఆధ్వర్యంలో పాట మాట రూపంలో వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ కాశీ రావు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి



మధిర, ఫిబ్రవరి 17, ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం పెట్రోలు డీజిల్ రేట్లు పెంచుతూ సామాన్యుడిపై భారం మోగుతున్న బిజెపి ప్రభుత్వాన్ని తెలుగు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ ని వ్యతిరేకించాలని బిజెపి అధికారంలో ఉంటే సామాన్య బతుకులు చిందరవందర అవుతాయనేది బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను బట్టి గత సంవత్సరం నుండి మోడీ ప్రభుత్వం సామాన్యులు పైన భారం మోపుతూ చివరికి వంటగ్యాస్ ధరల కూడా ఇప్పటివరకు 170 వరకు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి ఆ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ టిఆర్ఎస్పై గగ్గోలు పెడుతూ ప్రజలను రెచ్చగొడుతున్న ఇతను కేంద్ర ప్రభుత్వం వల్ల పేద ప్రజలకు ఏమి మేలు జరిగిందో చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం లాక్ డౌన్ పేరుతో రైల్వే వ్యవస్థను ప్రారంభించక పోవడం రైలు రాకపోకలు నిషేధించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు ఆ పార్టీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గారైన కిషన్ రెడ్డి గారు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అన్ని ట్రైన్ లు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## రాష్ట్ర ప్రజలు సిఎం కెసిఆర్ సారధ్యంలో శాంతియుతంగా జీవించాలి:వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి 17 ( ప్రజాపాలన ) : రాష్ట్ర ప్రజలందరూ సిఎం కెసిఆర్ సారధ్యంలో శాంతియుతంగా జీవించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం సిఎం కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో " మెతుకు ఆనంద్ అన్న సైన్యం " ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్ కోటివృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలందరినీ తన సొంత బిడ్డల్లాగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 67 సంవత్సరాలు ముగించుకొని 68 వ యేట అడుగుపెడుతున్న శుభ తరుణంలో ఆయనకు వికారాబాద్ నియోజకవర్గ ప్రజలందరి తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజెశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఇంకా ముందు ముందు ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కేసీఆర్ సారధ్యంలో శాంతియుతంగా జీవించాలని కోరుకుంటూ శాంతికి చిహ్నమైన పావురాలను గాలిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ హాఫీజ్, మాజీ జడ్పిటిసి ముత్తహార్ షరీఫ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మార్కెట్ కమిటీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం



మధిర, ఫిబ్రవరి 17, ప్రజాపాలన : వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర గౌరవనీయులైన ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ గారుపుట్టినరోజు సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిత్తారు నాగేశ్వరరావు గారు మార్కెట్ ఆవరణలో%వ% మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి చౌదరెడ్డి గారు గ్రేడ్3 కార్యదర్శి బి లక్ష్మణ్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |

# కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన తె.రా.స శ్రేణులు



వెల్గటూర్, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): వెల్గటూర్ మండలంలో వివిధ గ్రామాలలో సర్పంచులు ఎం.పీ.టీ.సీ లు తె.రా.స నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ పుట్టినరోజు సందర్భంగా పురస్కరించుకుని మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందని.మున్ముందు తరాలకు మనం అందించే గొప్ప కానుక పచ్చదనం మరియు మంచి పర్యావరణంతెలంగాణ తెచ్చిన మన కే.సీ.ఆర్ కు హరిత విప్లవం తె.రా.స శ్రెనులు ఇస్తూన్నా పుట్టినరోజు కానుకగా శుభాకాంక్షలు తెలియజేస్తూ డి. డబ్ల్యు.ఒ నరేందర్,సహకార సంఘం అధ్యక్షులు గూడా రామ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్, కూనమల్ల లింగయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చుక్క శంకర్రావు, సర్పంచులు మారం జలంధర్ రెడ్డి, అనుమల తిరుపతి, మెతుకు సరూప స్వామి, కార్యదర్శులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, పాలకవర్గం పాలకవర్గం సభ్యులు మహిళలు, మహిళా సంఘ సభ్యులు తెరాస శ్రేణులు ఉత్సాహంగా గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా పాల్గొని విరివిగా మొక్కలు నాటారు మండలంలోని వివిధ గ్రామాలలోని ఆలయాలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటారు. తాసిల్దార్ ఎం రాజేందర్, మండల అభివృద్ధి అధికారి సంజీవ్ రావు, విద్యాధికారి భత్తూల భూమయ్య, ఏ.పీ.ఎం చంద్రకళ, మండల స్థాయి అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి

## నియోజకవర్గ ఇంచార్జి-రాపాక మహేందర్ యాదవ్



వెల్గట్టూర్, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): ధర్మపురి నియోజకవర్గ యాదవ హక్కుల పోరాట సమితి ఇంఛార్జిగా మండలం లోని కోటిలింగాల గ్రామానికి చెందిన రాపాక మహేందర్ యాదవ్ ను నియమిస్తూ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ బుధవారం రోజు ఆదేశాల ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలుక భగవాన్ యాదవ్ నియమకు ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా రాపాక మహేందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ హక్కుల పోరాట సమితి ఆశయాలను సంక్షేమానికి మరియు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులు లకు కార్యవర్గ సభ్యులకు సహకరించిన యాదవ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## పారిశుద్ధ్య కార్మికులకు రగ్గుల పంపిణీ



వెల్గటూర్, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): వెల్గటూర్ మండల లయన్స్ క్లబ్ జిల్లా పూర్వపు గవర్నర్ ఎస్వీ తపాడియా జన్మదిన సంధర్బంగా జిల్లా సెంట్రల్ క్యాబినెట్ సభ్యులు ఎల్.ఎన్ కోదండరామ్ జిల్లా వ్యాప్తంగా కరోనా నేపథ్యంలో విశేష సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులను వితరణ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ క్లబ్ అధ్యక్షులు మద్ది మురళీధర్,జోన్ చైర్పర్సన్ సామ ఎల్లారెడ్డి,ఉపాధ్యక్షులు నోముల వెంకటరెడ్డి,సిరిపురం తిరుపతి,కోశాధికారి గట్ల రాజేంధర్,పిఆర్వో నక్క సురేష్,సభ్యులు తిప్పర్తి భూమయ్య,బండారి చంద్రమౌళి,బండమీది గోవి,నంకోజు నరేష్,రాజారాంపల్లి క్లబ్ కోశాధికారి సత్యనారాయణ,గ్రామపంచాయితీ కార్యదర్శి రాజేంధర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ లో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు

## వేడుకలు ఎమ్మెల్యే పలుచోట్ల పాల్గొన్న కందాల



పాలేరు ఫిబ్రవరి 17 ప్రజాపాలన :నేలకొండపల్లి. మండలంలోని అమ్మగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల. ఆవరణలో. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, గారిలి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి లికోటి వృక్షార్చనలి కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలను నాటిన, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పుట్టినరోజు కానుకగా మనందరం తలా ఒక మొక్క నాటి కెసిఆర్ కు కానుకగా ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమాలో పాల్గొన్న సర్పంచ్. గండు సతీష్, టిఆర్ఎస్. పార్టీ మండల అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య , జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి వజ్జా శ్రీనివాస రావు, నెల్లూరు లీలా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో కోటి వృక్షార్చన:సంజయ్, శ్రావణి, శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ శ్రీ

జగిత్యాల, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): బంగారు తెలంగాణ నిర్మాత సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్, వైస్ ఛైర్పర్సన్ గోలి శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు జుంబర్తి రాజ్కుమార్, ఒద్ది శ్రీలత రామ్మోహన్, కౌన్సిలర్లు, కో.అప్షన్ మెంబర్లు, తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, మున్సిపల్ అధికారులు, మేప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన వెల్గటూర్ బి.జె.పి నాయకులు



వెల్గటూర్, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన) : వెల్గటూర్ తాసిల్దార్ కు వెల్గటూర్ మండల బి.జె.పి నాయకులు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బుధవారం రోజు తాసిల్దార్ ఎం. రాజేందర్ కు వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు తంగళ్ళపెల్లి చక్రపాణి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలనీ, పేద ప్రజలకు రెండు పడక గదుల ఇల్లు వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. రైతులకు యూరియా బస్తాలు ఉచితంగా పంపిణీ చేయాలని లేని ఎడల వెల్గటూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ పక్షాన నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహశీల్దార్ కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంత సంతోష్, మాజీ కార్యవర్గ సభ్యులు క్యాతం సుధాకర్,మండల శాఖ ఉపాధ్యక్షులు గుమ్ముల సతీష్, వెలిచాల నతీష్, ననన్వారి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శులు రాయిల్ల రాజమల్లు,అమర గౌండ దివాకర్, జక్కుల శేఖర్, కార్యదర్శులు జక్కుల రాజ్ కుమార్, బి.జే.వై.యం మండల శాఖ అధ్యక్షులు దేవి రవీందర్, కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షులు రావ్ హనుమంత రావు, ఉపాధ్యక్షులు చెల్పురి మల్లయ్య, ప్రధాన కార్యదర్శులు బుద్దె పోచయ్య, జిత్తవేని రమేష్, కార్యదర్శి ఎల్లంల శ్రీధర్,ఓ.బీ.సీ మండల శాఖ అధ్యక్షులు కందికట్ల రాజేష్,ఎస్సిమోర్చా మండల శాఖ అధ్యక్షులు న్యాతరి మల్లేశం,వాణిజ్య సెల్ కన్వీనర్ మల్యాల దేశముఖ్,మండల నాయకులు సంగ వెంకటగిరి,పొన్నం నరేష్,కరిదె రాజయ్య,భూసార వు వెంకటేష్,రాజయ్య,భూసారపు తిరుపతి, భూసారపు భీమయ్య,శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 17, ప్రజాపాలన :భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ తోపాటు యువ మోర్చా నాయకులపై టి.ఆర్ . యస్ .ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేస్తున్న నేపథ్యంలో అక్రమ కేసులు ఎత్తి వేయాలని ప్రతి అసెంబ్లీ కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం మంచిర్యాల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా అధ్యక్షులు పట్టి వెంకట క్రిష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేవైఎం నాయకులపై అక్రమ కేసులు , అక్రమ అరెస్టులు చేస్తే సహించబోము అని ,రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేస్తం అని అన్నారు . అసలైన బంగారు తెలంగాణ బీజేపీ తోనే సాధ్యం అని అన్నారు . అదేవిధంగా పోలీసులు టి టి.ఆర్ . యస్ .పార్టీ కోసం కాకుండా ప్రజల కోసం పని చెయ్యాలి అని పోలీసు మిత్రులను కోరాను. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకట క్రిష్ణ, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్క సంరకించుకోవాలి:జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి

గ్రీన్ చాలెంజ్ లో భాగంగా జిల్లా లో 2 వేల మొక్కలు నాటిన అధికారులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,. ఫిబ్రవరి17, ప్రజాపాలన :హరితహారం, గ్రీన్ చాలెంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం గ్రీన్ చాలెంజ్ లో భాగంగా మంచిర్యాల మున్సిపాలిటీలో 2 వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని శ్రీనిధి లేదాట్ లో 1500ల పండ్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఎమ్మెల్యే. జిల్లా కలెక్టర్. అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, వార్డు కౌన్సిలర్ల పేర్ల మీద ఒక్కొక్క పండ్ల మొక్కను ప్రత్యేకంగా నాటారు. అనంతరం పండ్ల మొక్కల వనంలోనే సీఎం కేసీఆర్ జన్మదినంను పురస్కరించుకుని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వంద ఫీట్ల బైపాస్ రోడ్డులో 250 మొక్కలు, రాజీవ్ నగర్లోని వంద ఫీట్ల రోడ్డులో 250 మొక్కలను ఈ సందర్భంగా నాటారు. శ్రీనిధి లేఔట్ లో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం రాశివనంను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి సునిత పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో మహెూద్యమంగా కోటి వృక్షర్చన



మల్లాపూర్, ఫిబ్రవరి17 ( ప్రజాపాలన ):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు పురస్కరించుకుని కోటి వృక్షర్చన సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్లాపూర్ కేంద్రంతో పాటు మండలంలో అన్ని గ్రామాల్లో పోటాపోటీగా మహెూద్యమంగా కోటి వృక్షర్చన కార్యక్రమాన్ని మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు మొక్కలు నాటుతూ, కేక్ కాట్ చేస్తూ, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కుస్తాపూర్, రత్నపూర్ గ్రామ సర్పంచులు సరికేల లక్ష్మీ – మహిపాల్, మేడి అనూష – వినోద్ కుమార్ వారి గ్రామాల్లో మొక్కలు నాటి, కేక్ కాట్ చేసి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కోటివృక్షర్చన విజయవంతంగా చేయడం జరిగింది. ఇరు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ కోటి వృక్షర్చన ను పండగ భావించి గ్రామాల్లో 1000 మొక్కలు నాటమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ప్రదీప్, గోల్కొండ లయ అనిల్, సెక్రెటరీ నరేష్ టి ఏ సరిత, మాజీ ఉప సర్పంచ్ బోద విజయ్ వార్డు మెంబర్లు లావణ్య సతీష్ కో ఆప్షన్ సభ్యులు గద్చంద లింగయ్య, సి ఏ శివకుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, అంగన్వాడి, ఆశ వర్కర్ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోటి వృక్షార్చనలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రావణిప్రవీణ్



జగిత్యాల, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సీఎం కేసీఆర్ పుట్టిన రోజున కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ధరూర్ క్యాంపులోని మాత శిశు కేంద్రం ఆవరణలో ఎమ్మెల్యే తో కలసి మున్సిపల్ ఛైర్పర్సన్ భోగ శ్రావణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో కోటి వృక్షార్చనలో భాగంగా తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో కళకళలాడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. ఆయన ఆశయాన్ని నెరవేరుద్దాం సీఎం జన్మదిన కానుకగా మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలోని మొక్కలు నాటిన ఎంపీపీ



జగిత్యాల, ఫిబ్రవరి 17 (ప్రజాపాలన): రాయికల్ మండలంలో తాట్లవాయి ఆల్యానాయక్ తండ కట్కాపూర్ గ్రామాల్లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కోటి వృక్షార్చనలో భాగంగా రాయికల్ మండల ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేంధర్ నాయక్ మొక్కలు నాటారు. ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 29 వ నూతన రాష్ట్రంగా సాధించి భారతదేశ ముఖ చిత్రాన్ని మార్చి భారత దేశానికే దిక్సూచిల తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇనుముల రమేష్ ఎంపీవో శ్రీనివాస్ ఆయా గ్రామాల సర్పంచులు రాగి సాగరిక శ్రీనివాస్ ముద్దసాని రాజమౌళి లావుడ్యా నందు ఉప సర్పంచులు సంతోష్ మల్లేష్ వార్డుమెంబర్లు ఆయా గ్రామాల కార్యదర్శిలు తెరాస గ్రామ నాయకులు అధ్యక్షులు యూత్ అధ్యక్షులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసీఆర్ జయంతి వేడుకలు



గొల్లపల్లిఫిబ్రవరి17(ప్రజాపాలన): ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకుని ముస్కులింగారెడ్డి గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్కమిటీచైర్మన్ అద్వర్యంలో కేకు కటింగ్, మిఠాయిలు పంపిణి చేసి మరియు మొక్కలునాటి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమమకు ముఖ్య అధితులుగా ఎంపీపీ నక్క శంకర్, జడ్పీటిసి గోస్కుల జలందర్,వైస్ ఎంఎంపీ ఆవుల సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ మరియు మార్కెట్ డైరెక్టర్లుకడబండవెంకటి,చాడసత్తయ్య, చాడవెంకటరమణ,నాగరూప,బత్తిని సత్యనారాణ, మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులు ముస్కు కిష్టారెడ్డి,టీఆరెస్ మండల అధ్యక్షుడు లు బొల్లం రమేష్ ,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు అశోక రావు,మండల ఎంపీడీఓ జనార్దన్ గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి,స్థానిక వార్డ్?సభ్యులు, ఖరీదు వ్యాపారస్తులు మరియు పార్టీముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ కేంద్రం ఆవరణలో ముక్కలు నాటిన జిల్లా యువజన క్రీడా శాఖ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, , ఫిబ్రవరి17, ప్రజాపాలన :తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకొని సైన్స్ కేంద్రం ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 29వ వార్డు కౌన్సిలర్ చైతన్య సత్యపాల్ రెడ్డి , జిల్లా వయోజన విద్యా శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, వాలీ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, యువతరం యూత్ అసోసియేషన్ తిరుపతి , యువకులు, క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

# 5 ముఖ్య నగరాల్లో నాగ్ కొత్త సినిమా షూట్



టాలీవుడ్ కింగ్ నాగార్జున ఇప్పటికే వైల్డ్ డాగ్ సినిమా షూటింగ్ ను ముగించిన విషయం తెల్సిందే. ఇటీవలే బంగార్రాజు సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యిందనే వార్తలు వచ్చాయి. ఒక వైపు బంగార్రాజు సినిమా షూట్ లో పాల్గొంటూనే కొత్తగా నాగార్జున ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో నినివానం చేసేందుకు సిద్దం అవు తున్నాడు. ప్రవీణ్ సత్తార్ దర్శక త్వంలో నాగ్ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను అతి త్వరలోనే ప్రారంభించ బోతున్న ట్లుగా సమాచారం అందుతోంది. ఈ సినిమా కోసం పెద్ద ఎత్తున లొకేషన్స్ ను అన్వేషిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామాగా రూపొందబో తున్న ఈ సినిమాను లండన్.. గోవా.. ముంబయి.. హైదరాబాద్.. వైజాగ్ సిటీల్లో షూట్ చేయబోతు న్నట్లుగా సమాచారం అందుతోంది. కథానుసారంగా ఈ అయిదు సిటీల్లో కీలక సన్నివేశాల చిత్రీకరణ ఉంటుందట. దర్శకుడు ప్రవీణ్ సత్తార్ సినిమాలు అంటేనే విలక్షణంగా ఉంటాయి. ఈ సినిమా కూడా అంతే విలక్షణంగా ఉ ంటుందని ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకంతో ఉన్నారు. నాగార్జున వైల్డ్ డాగ్ సినిమాతో పాటు ఈ సినిమా కూడా ఇదే ఏడాదిలో విడుదల అయ్యేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. నాగార్జున కు జోడీగా ఈ సినిమాలో నటిం చబోతున్న హీరోయిన్ విషయమై అధికారి కంగా ప్రకటన రావాల్సి ఉంది. మొదటి షెడ్యూల్ ను ఏ నగరంలో షూట్ చేయబోతున్నారు అనేది కూడా త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# హాట్ సమంతాని ఏంచక్కా చూసేయొచ్చిక



హాట్‌గా ఎంత బ్యూటిఫుల్ గా చూపించాడో అందరికీ తెలిసిందే. తన గర్ల్ ఫ్రెండ్ ని.. అంత అం దంగా ఎవరూ చూడలేరేమో అన్న ట్లు.. తన కళ్లకి నచ్చినట్లు చూపిం చాడు విఘ్నేశ్ శివన్. తను డైరెక్ట్ చేసిన ఆ మూవీతో అద్దిరిపోయే పే రు వచ్చింది. అయితే..తన మూవీ లో యాక్ట్ చేయబోయే సమంతాని కూడా అంతే అందంగా చూపిం చాలని ప్లాన్ చేశాడట విఘ్నేశ్ శివన్. క్లీవేజ్ షోలు గట్రా తక్కువే అయినా.. హాట్‌గా అందంగా చూ పించే విష యంలో ఎక్కడా కాంప్ర మైజ్ కాకుం డా ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తోంది.

ఏదన్నా చెప్పండి. ఎంత హాట్ గా ఉన్నా.. ఎంత మంది ఫ్యాన్స్ ఆమె ను హాట్‌గా చూడాలని కోరుకుంటు న్నా.. ఒక స్టార్ ఫ్యామిలీ కోడలు అయ్యాక కుదర్దు కదా. ఆ మధ్య రంగస్థలం మూవీలో రామ్ చరణ్ తో లిప్ కేస్ చేస్తేనే ఇష్యూ అయిం ది. ఇక సమంతా హాట్ సీన్లు.. క్లీవేజ్ షోలు ఎక్కడ చేస్తుంది చెప్పండి. మరి హీరోయిన్ అంటే అవి కామన్ కదా. అందుకే.. కాస్త సినిమాలు తగ్గించింది. అనుకున్నాం. అఫ్ కోర్స్ తగ్గించింది కూడా. కానీ.. ఇన్‌స్టా గ్రామ్‌లో మాత్రం హాట్ ఫోటోలకి ఏ మాత్రం కరువు లేదు. ఎప్పుడూ ఏదో ఒక ఫోటో అప్ లోడ్ చేస్తూ.. తన ఒంపులూ వయ్యారా లతో ఫ్యా న్స్‌కి మత్తెక్కిస్తుంది. అందం దాచు కుంటే ఏమొస్తుంది.. చూపిస్తే.. కాంప్లిమెంట్స్ వస్తాయి గానీ.. అనే టైప్ సమంతా. కానీ.. సినిమాల్లో మాత్రం కుదరడం లేద ట. అందు కే.. సినిమాలు తగ్గించేసింది. కానీ.. హాట్ లుక్‌లు.. లిప్ కిస్ లు.. క్లీవేజ్ షోలో చేయక పోయినా.. సినిమాల విషయంలో మాత్రం తగ్గడం లేదు సమంతా. ఇప్పుడు సినిమాల లిస్ట్ పెంచేసింది. మొన్నీ మధ్య ఫ్యామిలీ మ్యాన్ టూలో కనిపించిన సమం తా.. ఇప్పుడు జోంబీరెడ్డి సినిమాలో యాక్ట్ చేయబోతుందని తెలిసిందే కదా. ఇక పోతే.. రుద్రమదేవి ఫేమ్ గుణ శేఖర్ మూవీలో కూడా శకుం తలగా కనిపిచబోతుంది. ఇవన్నీ గ్రాండి యర్ లుక్ కనిపించడమో.. లేదం టే.. స్పెషల్ ఎఫెక్ట్ ఇవ్వడమో లాం టి పాత్రలే. అయితే.. విఘ్నేశ్ శివన్ మూవీలో నయనతారతో కలిసి చేస్తుందంట ఓ మూవీ. విఘ్నేశ్ శివన్ అంటే.. నయనతార బోయ్ ఫ్రెండ్. ఆ క్రియేటర్ ఏ హీరోయిన్ ని అయినా ఎంత అం దంగా అయినా చూపించగలడు. తన స్టైలే వేరు. తీసిన రెండు సిని మాలకి రెండూ హిట్ అయ్యాయి. ఒకటి సూర్యాతో గ్యాంగ్ కాగా.. రెండోది.. నయనతార, విజయ్ సేతుపతి జోడీగా వచ్చిన నేనూ రౌడీనే. అయితే.. నేనూ రౌడీనే మూవీలో.. నయనతారని ఎంత

# పరువాల వల పనికొచ్చేనా?





శ్రీముఖి అంటే.. తెలుగు ఆడియన్స్ కి ఎవ్వరికీ చెప్పాల్సిన పనిలేదు. ఇండియాలోనే కాదు. ప్రపంచంలో ఎక్కడున్న తెలుగు వారైనా సరే.. శ్రీముఖి అంటే ఓ స్పెషల్ ఇంట్రస్ట్ ఉంటుంది. ఎందుకంటే.. ఆ అం దం అలాంటిది మరి. ఒంపులు వయ్యారాల విషయంలో కాస్త మ్యా చ్ కాకున్నా.. అందం విషయంలో ఎలాంటి కంప్లయింట్స్ లేవు. ఆ కటౌట్ కి మామూలు ఫ్యాన్స్ ఉం డరు. ఆ లెక్క వేరే. ఇక హాట్ లుక్స్ లో కూడా ఎక్కడా తగ్గదు శ్రీముఖి. అందరితో ఫ్రెండ్లీగా ఉంటూ.. ఎక్కడా సీరియస్ కాకుండా.. కెరీర్ ని పరుగులు పెట్టిస్తోంది శ్రీముఖి. ఇక పోతే.. విష్ణు ప్రియ కూడా అంతే. కాస్త లేట్ గానే యాంకర్ గా ఎంట్రీ ఇచ్చింది. ఏదో షార్ట్ ఫిలిం కలిసొచ్చి యాంకర్ అయిం ది అనుకున్నారు. విష్ణు ప్రియా కూడా హాట్ బ్యూటీనే.. ఒంపులూ వయ్యారాల్లో విష్ణు ప్రియకి ఫుల్ ఫ్యాన్స్ ఉన్నారు. కానీ.. కాస్త ఏజ్డ్ అనే ఫీలింగ్ అయితే అందరిలోనూ ఉంది. ఉన్నాసరే.. ఆ కటౌట్ కి ఫుల్ ఫ్యాన్స్ కదా మరి. వీళ్లిద్దరూ ఇప్పుడు ఎక్కడా తగ్గడం లేదు. ఎందుకంటే వీళ్ల దరిద్రం ఏంటో కానీ.. వీరిలో ఎవరికీ సినిమా ఆఫ ర్లు రావడం లేదు. ఏమైనా సినిమా ఆఫర్లు ఉంటే.. అయితే.. అనసూ య లేదంటే రష్మి. వారిని మించి ఆఫర్లు రావు. యాంకర్లలో ఎవరు చూజ్ చేసుకున్నా.. వారినే చూజ్ చేసుకుంటున్నారు. ఎందుకో ఏమో ఎవ్వరికీ అర్థం కాదు. బహుశా వారి కి అర్థం అయ్యి ఉంటుంది. మనం హాట్ లుక్స్ ఇవ్వకపోవడం వల్లనే.. మనకిసినిమా ఆఫర్లు రావడం లేదు అని ఫీలయ్యారు కావచ్చు. ఎందుకం టే శ్రీముఖి కటౌట్ కి హాట్ లుక్స్ సెట్ కావు.. విష్ణు ప్రియ చోటీ చోటీ యాంకర్‌గానే నడిపిస్తోంది. అయి నా.. కాస్త ముదురు బెండకాయలా ఉంటుంది అని.. అలా ట్రై చేయ లేదు కావచ్చు. అయినాసరే.. వీళ్లిద్ద రూ ఆ విషయంలో క్రియేటర్ల డౌట్స్ అన్నీ బ్రేక్ చేస్తున్నారు. అవును మరి. ఎక్కడా తగ్గడం లేదు. మేం సింగిల్ పీస్ లు వేస్తే ఎలాగుంటామో చూస్తారా అంటూ మూవ్ అవుతున్నారు. మా ఒంపు లూ వయ్యారాల్లో ఉన్న పవర్ ఏం టో చూడండి అంటున్నారు. మేం గానీ క్లీవేజ్ షో చేస్తే.. మామూలు గా ఉండదు అంటున్నారు. అలాగే ఆడియన్స్ ని రెచ్చగొడుతున్నారు. ఫ్యాన్స్ కి పిచ్చెక్కిస్తున్నారు. క్రియే టర్లకి కూడా మత్తెక్కిస్తున్నారు. ఈ మధ్య సోషల్ మీడియాలో హాట్ డిష్ అంటే.. వీళ్లిద్దరి అందాలే అనడంలో ఎలాంటి డౌటూ లేదు. ఏం టండీ అది.. మామూలు ఎక్స్ ఫో జింగా చెప్పండి. విష్ణు ప్రియా కానీ.. అలా అందాల ఒలకపో స్తూ వెళ్తే.. పాకిస్థాన్ ఉగ్రవాదులు కూడా గన్నులు వదిలేసి.. వాళ్లు చూస్తున్న ఆమె అందం గురించి రాయడానికి పెన్నులు పట్టుకుం టారో ఏమో.

# టాలీవుడ్‌లో మెగా బ్రదర్స్ హవా



ఒక్కరొస్తే చాలు.. మొత్తం ఫ్యామిలీ ఫ్యామిలీ దిగిపోతారు అనే డైలాగ్ బాగా ఫేమస్ కదా. అది పాజిటివా.. నెగటివా.. ఇండస్ట్రీ మంచికా చెడుకా అనేది వదిలేస్తే.. టాలీవుడ్ లో బ్రదర్స్ హవా మాత్రం భలే నడు స్తోంది. అన్న హీరోగా రాగానే.. తమ్ముళ్లు కూడా హీరోగా మారడం. లేదంటే.. అన్న హీరోగా మారడం లాంటివి చూస్తూనే ఉంటాం. ఎందుకంటే.. అన్న హీరో అంటే.. తమ్ముడు కూడా ఇంచుమించు అదే లుక్ లో ఉండడం రెగ్యులరే కదా. ఇక పోతే.. ఛాన్సులు కూడా రెడీగా ఉంటయ్. ప్రొడ్యూసర్లు క్రియేటర్లు.. అన్నని అందుకోలేని వారు తమ్ముడి కోసం తమ్ముడు బిజీ అయితే అన్న తో తీయడం.. అన్నలు తమ్ముళ్లతో తీయమని చెప్పడం.. తమ్ముళ్లు అన్నతో తీయండి అని చెప్పడం.. ఇవన్నీ కామన్ కదా. ఇప్పుడు టాలీ వుడ్‌లో ఈ ట్రెండ్ బాగా నడుస్తోంది. ఈ ట్రెండ్ యాక్చువల్ గా మెగాస్టార్ తో స్టార్ట్ అయింది అనొచ్చు. అంతకు ముందు ఉండి ఉండొచ్చు.. బట్.. మెగాస్టార్ బ్రదర్స్ బాగా ఫేమస్ అయ్యారు. అందుకే.. మెగా బ్రదర్స్ అంటారు. మెగాస్టార్ చిరు తర్వాత.. తమ్ముళ్లు నాగబాబు, పవన్ కల్యాణ్ లు సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. నాగబాబు సక్సెస్ కాకపో యినా.. ఇండస్ట్రీని నమ్ముకుని దర్జాగా బతుకుతున్నారు. ఇక పవన్ కల్యాణ్ రేంజ్ గురించి ఎవరికీ చెప్పాల్సిన పని లేదు కదా. ఇక ఇదే మెగా ఫ్యామిలీ నుంచి.. అల్లు అర్జున్, అల్లు శిరీష్ లు హీరోలు అయ్యారు.

వారిలో బన్ని సక్సెస్ కాగా... శిరీష్ బానే ట్రై చేస్తున్నాడు. ఇక పోతే.. సాయి ధరమ్ తేజ్ బ్రదర్స్ కూడా అంతే. సాయి తేజ్ ఆల్రెడీ హిట్లూ ఫట్లూ అన్నీ కలిపి ఓ డజన్ సినిమాలు చేయగా.. వైష్ణవ్ తేజ్ ఎంట్రీ అద్దిరిపోయింది. ఉప్పెన సినిమాతో ఉప్పెనలా మొదలైంది. మెగా ఫ్యామిలీతో పా టు.. నందమూరి ఫ్యామిలీలో కూడా ఈ ట్రెండ్ ఉంది. జూనియర్ ఎన్టీఆర్ కల్యాణ్ రామ్ ల వ్యవహారం లో మాత్రం.. ఎన్టీఆర్ సూపర్ హిట్, కల్యాణ్ రామ్ పట్టు వదలని విక్ర మార్కుడిలా ట్రై చేస్తున్నాడు. నాగ చైతన్య, అఖిల్ లు ట్రై చేస్తున్నారు. చై కాస్త ఓకే.. అఖిల్ విశ్వ ప్రయ త్నాలు చేస్తున్నాడు. విజయ్ దేవరకొండ ఎన్నో కష్టాలు పడి స్టార్ అయ్యాక.. తమ్ముడు సడన్ గా హీరో అయ్యాడు. మిడిల్ క్లాస్ మెలొడీస్ తో హిట్ టాక్ తెచ్చుకున్నాడు. బెల్లంకొండ శ్రీనివాస్ కెరీర్ అలా నడుస్తున్న టైంలో.. తమ్ముడి ఎంట్రీ కూడా జరిగిపోతుంది. ఇలా బ్రదర్స్ సినిమాలు టాలీవుడ్ లో స్పెషల్ గా నడుస్తున్నాయి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989